నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 7-11-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:75 పేజీలు:6 వెల: రూ.1/-

అదుపుతప్పి వంతెనపై నుంచి రైల్వే ట్రాక్‌పై పడిపోయిన బస్సు

-నలుగురు ప్రయాణికులు మృతి

జైపూర్ నవంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): రాజస్థాన్‌లోని దౌసా జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. సోమవారం తెల్లవారుజామున 2.15 గంటలకు హరిద్వార్ నుంచి ఉదయ్‌పూర్ వెళు న్న బస్సు దౌసా కలెక్టరేట్ సమీపంలో అదుపుతప్పి వంతెనపై నుంచి రైల్వే ట్రాక్‌పై పడిపోయింది. దీంతో నలుగురు ప్రయాణికులు మృతిచెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అయితే ప్రమాద సమయంలో ఆ ట్రాక్‌పై ఏ రైలూ రాకపోవడంతో భారీ ప్రాణనష్టం తప్పినట్లయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు.ప్రమాద సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం తెల్లవారుజామున 2.15 గంటలకు జరిగినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామని వెల్లడించారు.

ఢిల్లీ వాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వాయు కాలుష్యం

-వరుసగా నాలుగో రోజూ పడిపోయిన వాయు నాణ్యత పడిపోయింది

-వాయు కాలుష్యంపై ముఖ్యమంత్రి కేజ్రీవాల్ నేడు ఉన్నత స్థాయి సమావేశం

న్యూఢిల్లీ నవంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: దేశ రాజధాని ఢిల్లీ వాసులను వాయు కాలుష్యం ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. వరుసగా నాలుగో రోజూ వాయు నాణ్యత పడిపోయింది. సోమవారం ఉదయం 9 గంటలకు వాయు నాణ్యతా సూచి (ంఖిఎ) 437గా ఉందని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది. అయితే గత మూడు రోజులతో పోల్చితే ఇది కాస్త తగ్గింది. కాగా, వాయు కాలుష్యంపై ముఖ్యమంత్రి కేజ్రీవాల్ నేడు ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేసారు. మధ్యాహ్నం 12 గంటలకు జరుగనున్న ఈ సమావేశానికి ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్‌తోపాటు రవాణా శాఖ, ఢిల్లీ మున్సిపాలిటీ, పోలీస్, ఇతర శాఖలకు చెందిన సీనియర్ అధికారులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం జారీచేసిన స్టేజ్-4 గ్రేడెడ్ రెస్పాన్స్ ప్లాన్ అమలుపై చర్చించనున్నారు.

గ్యాస్ పైప్ లైన్ లీకేజీ.. భయంతో పరుగులు తీసిన జనం

హైదరాబాద్ నవంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్); కుత్బుల్లాపూర్ జోన్ లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొంపల్లి ప్రధాన రహదారి పక్కనే రోడ్డు విస్తరణ పనుల కోసం జెసిబి సహాయం తో గుంత తవ్వుతున్న క్రమంలో గ్యాస్ పైప్ లైన్ పగిలింది పగిలిన పైప్ నుండి గ్యాస్ లీకేజీ కావడంతో స్థానికంగా ఉన్న షాపులలో నుండి భయంతో పరుగులు తీశారు. అక్కడికి దగ్గరలోనేఉన్న ఒక వ్యక్తి సిగరెట్ కాలుస్తూ అటుగా రావడంతో మంటలు అంటుకుని ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి గాయాలైన ఇద్దరినీ దగ్గర్లో ఉన్న రక్ష ఆసుపత్రికి తరలించారు స్థానికులు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని స్థానికుల సహాయం తో మంటలను అదుపు చేశారు.గ్యాస్ ఏజెన్సీ కి సమాచారం ఇవ్వగా భాగ్య నగర్ గ్యాస్ అధికారులు పైప్ లైన్ కు మరమ్మత్తులు చేసి పగిలిన పైప్ లైన్ ను బాగుచేశారు....

పేదలు గొప్పగా జీవించాలన్నదే బీఆర్ఎస్ లక్ష్యం : మంత్రి తలసాని

హైదరాబాద్, నవంబర్ 6:పేదలు గొప్పగా ఉండాలన్నదే తమ లక్ష్యమని సనత్ నగర్ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పద్మారావు నగర్, నాగదేవత టెంపుల్, ఈశ్వరమ్మ బస్తీ, హమాలీ బస్తీ, చిదానందం కాలనీ తదితర ప్రాంతాలలో పాదయాత్రగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈశ్వరమ్మ బస్తీ, పద్మారావు నగర్ ఏరియా బస్తీల్లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించామని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే కనుక.. మిగిలిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని వెల్లడించారు.

నిరుపేదలు అత్యధికంగా నివసించే హమాలీ బస్తీలో అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ఎన్నికలు పూర్తయిన తర్వాత చేపట్టి తీరుతామని స్పష్టం చేశారు. బస్తీ వాసుల సౌకర్యార్థం మీకు అందుబాటులో బస్తీ దవాఖానా ను ఏర్పాటు చేశామన్నారు. మీకు ఏ అవసరం వచ్చినా..ఏ ఆపద వచ్చినా అన్నింటికీ నేను అండగా నిలుస్తూ వచ్చానని గుర్తుచేశారు.

కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంత్రి వెంట ప్రచారంలో కార్పొరేటర్ కర్మ హేమలత, పద్మారావు నగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఏసూరి మహేష్, పాష, యాదగిరి యాదవ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, హమాలీ బస్తీ అధ్యక్షుడు సుభాష్, సత్యనారాయణ, సంపత్ తదితరుల ఉన్నారు.

ప్రతిపక్షాలు వ్యక్తిగత దూషణలు మానుకోవాలి.. ప్రజలకు ఏం చేస్తారో చెప్పాలి : మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, నవంబర్ 6 : ప్రతిపక్ష పార్టీల నాయకులు వ్యక్తిగత దూషణలతోనే రాజకీయాలు చేస్తున్నారని, ప్రజలకు ఏం చేస్తామనేది ఎక్కడా ఎవరూ చెప్పడం లేదని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మండిపడ్డారు. వనపర్తి జిల్లా కేంద్రంలో సోమవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా ఉమ్మడి పాలకులు చేయలేని అభివృద్ధిని తాను ఎమ్మెల్యేగా విజయం సాధించిన తరువాత ఐదేండ్లలోనే చేసి చూపించానన్నారు.నాటి నుంచి నేటి వరకు సంప్రదాయ రాజకీయాలను మాత్రమే చూశామని, కానీ నేడు ఎన్నికల కోసం విపక్షాలు దిగజారుడుతనంతో కండ్ల ముందున్న అభివృద్ధిని చూసి కూడా అసత్య ప్రచారాలు చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. గత 30 ఏండ్లలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రెండున్నరేండ్లు మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. వనపర్తిలో మెడికల్, నర్సింగ్, ఇంజినీరింగ్, వ్యవసాయ, మత్స్య కళాశాలలను ఏర్పాటు చేసుకున్నామన్నారు.రోడ్ల విస్తరణతో వనపర్తి రూపురేఖలు పూర్తిగా మారిపోయాన్నారు. నియోజకవర్గంలో డీ-8 కాల్వల ద్వారా చెరువులను నింపి 95 శాతం సాగునీళ్లు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి శ్రీధర్, గ్రంథాలయాల సంస్థ జిల్లా వైర్మన్ లక్ష్మయ్య, పట్టణ అధ్యక్షుడు రమేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి కందం- నేటికి అందం

కం॥ శ్రీరుమను మనసంపదలకు
నదరుగ మంబుల నూరిపోసి నవనవ మగుడగన
ఇరుమంబుల పాలు పొందగ
రయమున జెరుపుగవలె శిశురక్షణదినమున్॥

(నవంబర్ 7: ప్రపంచ శిశు రక్షణదినం..)

-రాధశ్రీ

సెల్:9494481210

పచ్చబడ్డ తెలంగాణను మళ్ల కరగించేందుకే కాంగ్రెస్ ఆరాటం.. : సీఎం కేసీఆర్



గద్వాల, నవంబర్ 6: తెలంగాణపై పెత్తనం.. పచ్చబడ్డ రాష్ట్రాన్ని మళ్లీ కరగించేందుకే కాంగ్రెస్ ఆరాటమని సీఎం కేసీఆర్ మండిపడ్డారు. గద్వాల ప్రజా ఆశీర్వాద సభలో బీజేపీ, కాంగ్రెస్‌పై ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'బీజేపీ నుంచి నోరుపెట్టుకొని వస్తున్నరు. 157 మెడికల్ కాలేలు దేశంలో కడితే.. మనకు ఒక్క మెడికల్ కాలేజీ ఇయ్యలే. చట్టం ఉన్నది. కొత్త జిల్లాలకు నవోదయ పాఠశాల ఇవ్వాలి. నేను నూరు ఉత్తరాలు రాసిన నరేంద్ర మోదీకి. ఒక్క పాఠశాల కూడా ఇయ్యలే. మాకు వస్తే గద్వాలకు నవోదయ పాఠశాల వస్తుండే. ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ పాఠశాల ఇవ్వనటువంటి బీజేపీకి పార్టీకి ఓటు ఎందుకు వేయాలి' అంటూ ప్రశ్నించారు.

రైతుబంధు, 24 గంటల కరెంటు వద్దంటున్నరు..

'అందుకే మిమ్మల్ని అందుకే నేను మిమ్మల్ని కోరేది. ఎలక్షన్లలో ఆగమాగం ఓటువేయొద్దు. వ్యక్తి చరిత్ర, వాళ్ల పార్టీ చరిత్ర, నడకవడిక, ప్రజలు గురించి ఎలా ఆలోచిస్తరని ఆలోచించి ఓటు వేస్తే ప్రజలు గెలుస్తారు. మీరు గెలవాలని నేను కోరుకుంటున్నా. ఇవాళ కాంగ్రెస్ రెండుమాటలు చెబుతున్నది. రైతుబంధు అవసరం లేదు.. దుబార చేస్తున్నడు కేసీఆర్ అని మాజీ పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతున్నడు. ఇప్పుడున్న పీసీసీ అధ్యక్షులవారేమో కేసీఆర్ బేకార్‌గా వేస్ట్ చేస్తున్నడు. రైతులకు మూడుగంటల కరెంటు చాలు. మొత్తం దుబారా చేస్తున్నడు అని మాట్లాడుతున్నరు. కరెంటు కరెంటు మూడు గంటలు చాలా? 24 గంటలు కావాల్నా..? రైతుబంధు దుబారనట? నేను దుబార చేస్తున్నన్నట. నేను కాపోడినే. నాకు వ్యవసాయం ఉన్నది' అన్నారు.

కాపోళ్ల బాధలు నాకు తెలుసు..

'కాపోళ్ల బాధలు నాకేంటో తెలుసుకాబట్టి.. నేను 24 గంటల కరెంటు ఇస్తున్న. ఇష్టం ఉన్నప్పుడు రైతులు పొలం పారించుకుంటరు. మునుపు సగం రాత్రి, సగం పగలు ఇస్తే నిద్రలు కాచి.. బాయిలకాడ పండుకొని ఎంతో మంది పాములు కరిచి, కరెంటు షాక్ కొట్టి చనిపోయారు. ఇవాళ ఆ బాధ లేదు. నేను ఒక్కటే మనవి చేస్తున్నా. గ్యారంటీగా కరెంటు ఆగం చేస్తరు.. ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తరటా? రాహుల్ గాంధీ కూడా మాట్లాడుతున్నడు. రాహుల్ గాంధీకి ఎద్దు ఉన్నదా? ఎవుసం ఉన్నదా? ఆయనకు ఏమన్న తెలుస్తదా? ధరణిని తీసి బంగాళాఖాతం వేస్తరట? మళ్లీ మీ భూములు పట్వారులు, గిర్దావర్లు.. మళ్లీ కిందిమీద చేడయం.. ఆగమాగం చేయడం' జరుగుతుందన్నారు.

కాంగ్రెస్‌నే బంగాళాఖాతంలో వేయాలి..

రైతుబంధు డబ్బులు మీకు ఇస్తున్నం. దర్జాగా ఎలా వస్తున్నయ్. అక్కడ వేయంగనే టింగ్ టింగుమని ఫోన్లు మోగుతున్నయ్. ఏ పెట్టుబడికి అవసరమైతే దానికి పెట్టుకొని మంచి పంటలు తీస్తున్నరు. ధరణి తీసివేస్తే రైతుబంధు ఎలా రావాలి? రైతుబీమా ఎలా రావాలి? ధాన్యం డబ్బులు ఎలా రావాలి? మళ్లీ దళారీలు.. పహాణీ నకళ్లు.. మళ్లీ మండలాఫీసుల చుట్టూ తిరుగుడు.. నీకు ఎన్ని ఎకరాలున్నది..? రూ.60వేలు వస్తే.. రూ.20వేలు ఇవ్వమంటడు.. మళ్లీ అక్కడికి వస్తుంది కదా? ఇవాళ దళారీ లేడు.. దరఖాస్తు లేదు.. ఆఫీసుకు వెళ్లే పని లేదు. మీరు కాలుమీద కాలు వేసుకొని కుసుంటే డబ్బులు వచ్చి మీ ఖాతాలో పడుతున్నయ్. ధరణి ఉండలా లేదా? ధరణిని వేస్తామనోళ్లను ఏం చేయాలి?' ప్రశ్నించిన ఆయన.. వారినే బంగాళాఖాతంలో వేయాలన్నారు. ఆ పని చేస్తనే తెలంగాణ బాగుపడుతుందన్నారు.

తెలంగాణపై వారికి పెత్తనమే కావాలి..

'మనం గొడగొడ ఏడుసుకుంట వలసపోయిన నాడు ఒక్క కాంగ్రెస్, బీజేపోడు ఎవడన్నా జై తెలంగాణ అన్నడా? మన చెవులతో విన్నామా? మనం జై తెలంగాణ అంటే.. మనల్నే జైళ్లో వేశారు. చంపారు, కొట్టారు. లాఠీచార్జీలు చేసి అనేక కేసులు పెట్టారు. వాళ్లు ఎన్నడూ అనలే. వాళ్లకు ఎందుకు కడుపునొప్పి ఉంటది ? తెలంగాణపై మళ్లీ పెత్తనం కావాలి? పచ్చపడ్డది కదా? మళ్ల కరగనాకాలి ఇగ.. ఏం లేకుంట మళ్లీ ప్రజలకు గుండుకొట్టాలి. దాని కోసమే వాళ్ల ఆరాటం తప్ప.. తెలంగాణ బతుకుల కోసం కాదు. తెలంగాణ పోరాటం కోసం కాదు. ఏమాత్రం పొరపాటు చేసినా వైకుంఠపాళి ఆటలో పెద్దపాము మింగినట్లయితది. మళ్లీ మొదటికే వస్తం. చాలా ఇబ్బందులు వస్తయ్. దయచేసి ఆలోచించి గద్వాల అభివృద్ధి కోసం అనుక్షణం తపించే వ్యక్తి కృష్ణమోహన్‌రెడ్డి. మంచి పట్టున్న నాయకుడు. ఆయనను గతంలో కంటే పదివేల మెజారిటీ ఇచ్చి బ్రహ్మాండంగా గెలిపించాలి' అని సీఎం కేసీఆర్ కోరారు.

గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు

-గాజాను రెండుగా విభజించి చుట్టుముట్టిన ఇజ్రాయెల్

ఇజ్రాయెల్ నవంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);:గత నెల ఇజ్రాయెల్‌పై ఉగ్రవాద సంస్థ హమాస్ మెరుపు దాడులకు దిగిన విషయం తెలిసిందే. ఇక ఇజ్రాయెల్ సైతం హమాస్‌పై యుద్ధం ప్రకటించి.. గాజా స్ట్రిప్‌పై భీకర దాడులకు దిగింది. నెల రోజులుగా ఉగ్రవాద సంస్థ హమాస్ స్థావరాలపై ఇజ్రాయెల్ సైనిక చర్యలు కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. గాజాను నలువైపులా చుట్టుముట్టి.. నగరాన్ని రెండు భాగాలుగా విభజించినట్లు తాజాగా ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది.ఈ మేరకు ఇజ్రాయెల్ ఆర్మీ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ మాట్లాడుతూ.. 'గాజా నగరాన్ని మేం నలువైపులా చుట్టుముట్టాం. ఆ నగరాన్ని ఉత్తర గాజా, దక్షిణ గాజాగా విభజించాం. యుద్ధంలో ఇది చాలా ముఖ్యమైన దశ' అని అన్నారు. కాగా, ఉత్తర గాజాలో ఇజ్రాయెల్ దళాలు ఇప్పటికే భీకర దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఇజ్రాయెల్ దళాలు గాజా దక్షిణ ప్రాంతానికి చేరుకున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరో 48 గంటల్లో అటు వైపు నుంచి గాజా భూభాగంలోకి అడుగుపెట్టే అవకాశాలు ఉన్నట్లు తెలిపింది.నిక చర్యలు కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. గాజాను నలువైపులా చుట్టుముట్టి.. నగరాన్ని రెండు భాగాలుగా విభజించినట్లు తాజాగా ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది.ఈ మేరకు ఇజ్రాయెల్ ఆర్మీ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ మాట్లాడుతూ.. 'గాజా నగరాన్ని మేం నలువైపులా చుట్టుముట్టాం. ఆ నగరాన్ని ఉత్తర గాజా, దక్షిణ గాజాగా విభజించాం. యుద్ధంలో ఇది చాలా ముఖ్యమైన దశ' అని అన్నారు. కాగా, ఉత్తర గాజాలో ఇజ్రాయెల్ దళాలు ఇప్పటికే భీకర దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఇజ్రాయెల్ దళాలు గాజా దక్షిణ ప్రాంతానికి చేరుకున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరో 48 గంటల్లో అటు వైపు నుంచి గాజా భూభాగంలోకి అడుగుపెట్టే అవకాశాలు ఉన్నట్లు తెలిపింది.

అభివృద్ధిని చూసి ఆదరించండి: డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

సికింద్రాబాద్ నవంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: గడచిన 50 సంవత్సరాల కాలంలో చేపట్టలేని అభివృది పనులను కేవలం 9 సంవత్సరాల్లో ప్రారంభించి సికింద్రాబాద్ నియోజకవర్గ అభివృది లో కొత్త దశ, దిశ చేపమని సికింద్రాబాద్ నియోజకవర్గ తెరాస అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార పాదయాత్రలో భాగంగా సోమవారం తార్నాక డివిజను పరిధిలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. వివిధ ప్రదేశాల్లో మహిళలు సంప్రదాయబద్ధంగా మంగళ హారతులతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం ప్రజలకు ఉపకరించే సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకొనేలా తాము చొరవ చూపి ఏర్పాట్లు చేశామని తెలిపారు. తమ కార్యాలయాన్ని నిరంతరం ప్రజలకు అందుబాటులో నిలిపెలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. తాము ఇవ్వని హామీలను కూడా అమలు జరిపామని, ప్రజల అవసరాలను గుర్తించే ప్రభుత్వం గా నిరుపేదల గుండెల్లో నిలిచి పోతామని తెలిపారు.

ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో తమ ప్రభుత్వానికే ప్రజారంజకమైన పాలనను అందించిన ఘనత దక్కుతుందని పద్మారావు గౌడ్ వివరిం చారు. సబ్బండ వర్ణాలకు ప్రయోజనం కలిగేలా వ్యవహరిస్తున్నామని తెలిపారు. జంట నగరాల్లో వివిధ ప్రాజెక్టులు చేపట్టామని, కోతల్లేని విద్యుత్ సరఫరా తమ ప్రభుత్వానికే సాధ్య పడిందని తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో కొత్తగా జూనియర్, డిగ్రీ కాలేజీ లను నెలకొల్పామని, తుకారాం గేట్ ఆర్ యు బీ నిర్మించామని, వివిధ ప్రదేశాల్లో ఫంక్షన్ హాల్స్, ఆసుపత్రుల నిర్మాణాలు ప్రారంభించమని, లాలాపేట రోడ్డును విస్తరించి చుపామని తెలిపారు. చంద్రబాబు నగర్ ను వివిధ సందర్భాల్లో సందర్శించి శిధిల స్థితికి చేరిన పాత ఇళ్ళను ఖాళీ చేయాలనీ, కొత్త ఇళ్ళను నిర్మిస్తామని గతంలో పేర్కొన్నామని గుర్తు చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్ పథకాలతో పటు పేదల వైద్యానికి ఉపకరించేలా సీఎం ఆర్ ఎఫ్ నిధులను రికార్డు సంఖ్యలో సికింద్రాబాద్ లో లబ్ది దారులకు కేటాయించమని తెలిపారు. కేవలం 9 సంవత్సరాల స్వల్ప వ్యవధిలోనే వందల కోట్ల రూపాయల అభివృది పనులకు శ్రీకారం చుట్టామని, ఆయా పనులన్ని పూర్తీ చేసేందుకు తమకు మరోసారి ఎం ఎల్ ఏ గా అవకాశాన్ని కల్పించాలని పద్మారావు గౌడ్ విజ్ఞప్తి చేశారు. లాలాపేట, సత్య నగర్, లక్ష్మి నగర్, సిరిపురి కాలనీ, చంద్ర బాబు నగర్, తదితర ప్రాంతాల్లో పద్మారావు పాదయాత్ర సాగింది.డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు కంది శైలజ, రాసురి సునీత లతో పాటు బీరాస సీనియర్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయాణిస్తున్న హెలిక్యాప్టర్‌లో సాంకేతిక లోపం

- అప్రమత్తమైన పైలెట్ వెంటనే సేఫ్ ల్యాండింగ్

హైదరాబాద్ నవంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయాణిస్తున్న హెలిక్యాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. అప్రమత్తంగా వ్యవహరించిన పైలెట్ వెంటనే లోపాన్ని గుర్తించి హెలిక్యాప్టర్‌ను సేఫ్ ల్యాండింగ్ చేశాడు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం సీఎం కేసీఆర్ సోమవారం ఉదయం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి హెలిక్యాప్టర్‌లో దేవరకద్రకు బయలుదేరిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పైలెట్ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలోనే క్షేమంగా హెలిక్యాప్టర్‌ను దించేశాడు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ ఇవాళ ఉమ్మడి పాలమూరు జిల్లాలోని దేవరకద్ర, నారాయణపేట, మక్తల్, గద్వాల్ నియోజకవర్గాల్లో? జరిగే ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొనాల్సి ఉంది. అయితే హెలిక్యాప్టర్‌లో సాంకేతిక లోపం కారణంగా ఆయన పర్యటన ఆలస్యమైంది. సీఎం పర్యటన కొనసాగేలా ఏవియేషన్ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. మరో హెలిక్యాప్టర్ రాగానే యథావిధిగా తన పర్యటనను కొనసాగించనున్నారు.

కృష్ణా నది పక్కనే పారుతున్నా.. సమైక్య రాష్ట్రంలో గుక్కెడు నీళ్లకు నోచుకోలే : సీఎం కేసీఆర్

నారాయణపేట, నవంబర్ 6: సమైక్య రాష్ట్రంలో కృష్ణా నది పక్కానే పారుతున్నా.. గుక్కెడు నీళ్లకు మనం నోచుకోలేదని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. నారాయణపేటలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి రాజేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సమైక్య పాలనలో నీటి కోసం ఇబ్బందులు పడ్డాం. ఆ రోజు ఉద్యమంలో నేను పాట రాసిన.

'పక్కనే కృష్ణమ్మ ఉన్నా ఫలితమేమి లేకపాయే.. పాలమూరు, నల్లగొండ, ఖమ్మం మెట్టు పంటలెండే' అని నేను పాట రాసిన. బాగా ఆలోచించి పాలమూరు ఎత్తిపోతల పథకం పెట్టుకున్నాం. నారాయణపేట, మహబూబ్‌నగర్, కొడంగల్, మక్తల్, దేవరకద్ర, షాద్‌నగర్, జడ్చర్లకు ఫుల్‌గా నీళ్లు రావాలి. దాని కోసం ఎత్తిపోతల పథకం పెట్టుకున్నాం. దానిపై కేసులు వేశారు. ప్రాజెక్టు అయితే కేసీఆర్‌కు, బీఆర్ఎస్‌కు మంచి పేరు వస్తుందని కుట్రలు చేసి 196 కేసులు వేశారు. ఈ మధ్యనే అన్నీ గెలిచాం. దేవుడి దయతో ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ వచ్చింది. అక్కడ లిఫ్ట్ పని కంప్లీట్ అయ్యింది. మొన్ననే పోయి స్వయంగా బటన్ నొక్కినా' అని తెలిపారు.

కాలువలను మంజూరు చేశాం..

'నారాయణపేట, కొడంగల్, మక్తల్‌కు నీరు వచ్చేలా కాలువను మంజూరు చేశాం. టెండర్లు పిలిచే దశలో ఉన్నది. ఏడెనిమిది మాసాల్లో ఎన్నికల తర్వాత ఆ కాలువ కంప్లీట్ అవుతుంది. ఎప్పుడూ రాజేందర్‌రెడ్డి నాతో కొట్లాట. సార్ జయమ్మ చెరువు సంగతి ఏందీ? అది కూడా నిండాలి ఖచ్చితంగా అని కాలువ అలైన్‌మెంట్‌ను మార్చి జయమ్మ చెరువులోకి నీరు వచ్చేలా చేసింది రాజేందర్‌రెడ్డే. అట్లనే దామెరగిద్ద, కొడంగల్‌లో కొన్ని ఎత్తయిన ప్రాంతాలున్నయ్. వాటికి కూడా కడుపు నిండా రావాలని చెప్పి.. కర్నాటక బార్డర్‌లో ఉన్న కానుకుర్తి దగ్గర ఎత్తు ప్రదర్శంలో రిజర్వాయర్ కట్టి లిఫ్ట్ పెడితే.. ఎత్తయిన మండలాలకు నీళ్లు వస్తయ్.. నారాయణపేట పచ్చబడుతుందని రాజేందర్‌రెడ్డి కోరిక' అని తెలిపారు.

'నేను వందశాతం నేను మీకు మనవి చేస్తున్నాను. ఒక సంవత్సరం కాలంలోపే కాలువను తీసుకువచ్చి బ్రహ్మాండంగా చేస్తే.. నారాయణపేట మొత్తం పచ్చనిపంట పొలాలు చూడాలని అనుకుంటున్నా. ఆ కోరికను దేవుడు తీరుస్తడని నమ్మకం ఉన్నది. రాజేందర్‌రెడ్డి కోరిక చాలా పెద్దగున్నది. రింగ్‌రోడ్డు వస్తే హైదరాబాద్‌లాగా అవుతమని అంటున్నడు. నేను మీ అందరికీ చెబుతున్నా. ఈ కాలువ పని ముందుగాల కంప్లీట్ చేద్దాం. చెరువులను నింపుకొని రెండులక్షల ఎకరాల్లో పంటలు పండితే ఆటోమేటిక్‌గా పెట్టుబడులు ఉరికివస్తయ్. భూముల ధరలు పెరుగుతయ్. హైదరాబాద్ దారిలోనే నారాయణపేట దారినపడుతం. రాజేందర్‌రెడ్డి అడిగిన కోరికలను వందశాతం ఎన్నికల తర్వాత జీవోలు ఇచ్చి మంజూరు చేయిస్తాను' అని హామీ ఇచ్చారు సీఎం కేసీఆర్.

బీఆర్ఎస్‌ను వీడిన ముఖ్య నేతలు

-కాంగ్రెస్ పార్టీలో చేరిక

రాజన్న సిరిసిల్ల, నవంబర్6 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, కో ఆప్షన్ నెంబర్ పుల్కం శ్రీలక్ష్మి, కౌన్సిలర్ బింగి మహేష్ లు సోమవారం ఆ పార్టీని వీడి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ కండువా కప్పి, సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.

క్యాన్సర్‌కు చికిత్స కష్టం - నివారణ మార్గాలే ఉత్తమం?!

(07 నవంబర్ 'జాతీయ క్యాన్సర్ అనగాహన దినం" సందర్భంగా)

శరీరంలో ఏదైన ఒక అవయవ భాగంలో కణజాలం అపరిమితంగా, నియంత్రణ లేకుండా పెరుగుతూ ఇతర కణజాలానికి వ్యాపించడం వల్ల గడ్డలు లేదా ట్యూమర్స్ ఏర్పడే అనారోగ్య స్థితిని క్యాన్సర్ వ్యాధిగా పిలుస్తారు. అతి ప్రమాదకర క్యాన్సర్ వ్యాధికి పూర్తి చికిత్స నేటికీ లేదు. క్యాన్సర్ రాకుండా నివారణ చర్యలు, తొలి దశలో గుర్తించుట వల్ల చికిత్సతో నయం చేయడానికి అవకాశం ఉంటుంది.

మేడమ్ క్యూరీ జన్మదినం:

ప్రపంచవ్యాప్తంగా మానవాళికి క్యాన్సర్ వ్యాధి పట్ల కనీస అవగాహన, క్యాన్సర్ బారిన పడకుండా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రస్థ చర్యలు, తొలి దశలో గుర్తించే పద్ధతులు లాంటి మౌళిక అంశాలను వివరించే సదుద్దేశంతో ప్రతియేటా 07 నవంబర్ రోజున "జాతీయ క్యాన్సర్ అవగాహన దినాన్ని" 2014 నుండి పాటించడం జరుగుతోంది. క్యాన్సర్ చికిత్సలో వినియోగపడే రేడియోషన్ థెరపీకి కారణమైన రేడియం, పొలోనియం రేడియోధార్మిక మూలకాలను కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రజ్ఞురాలు నోబెల్ బహుమతి గ్రహీత మేడమ్ మేరీ క్యూరీ జన్మ దినం 07 నవంబర్‌కు గుర్తుగా జాతీయ క్యాన్సర్ అవగాహన దినం సందర్భాన్ని వినియోగించుకుంటారు.

క్యాన్సర్‌లలో పలు రకాలు:

క్యాన్సర్‌లలో 100కు పైగా రకాలు ఉంటాయి. వీటిలో రొమ్ము, ఊపిరితిత్తులు, నోటి, చర్మ, గర్భాశయ, పాంక్రియాస్, ప్రోస్టేట్, ఎముకలు లాంటి అవయవాలకు క్యాన్సర్ వస్తుంది. క్యాన్సర్‌లలో కార్సినోమా (చర్మ, రొమ్ము, ప్యాంక్రియాస్, ఇతర గ్రంధులకు), సర్కోమా (రక్తనాళాలు, ఎముకలు, కార్టిలేజ్, కొవ్వు, కండరాలకు), మెలనోమా (చర్మ పిగ్మెంట్ కణాలు), లింఫోమా (లింఫోసైట్స్) మరియు ల్యుకేమియా (రక్తం) వర్గాలు ఉన్నాయి. పలు రకాల క్యాన్సర్లలో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ అతి ప్రమాదకరమైందిగా గుర్తించబడింది. మన దేశంలోనే ప్రతి రోజు 1300 మంది క్యాన్సర్ వ్యాధిగ్రస్థులు మరణిస్తున్నారని తేలింది. ఇండియాలో పురుషులకు ఊపిరితిత్తుల క్యాన్సర్, స్త్రీలలో గర్భాశయ క్యాన్సర్‌లు ప్రాణాంతకంగా మారాయి.

క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, చికిత్స మార్గాలు:

క్యాన్సర్ వ్యాధికి ఎలాంటి ముందస్తు లక్షణాలు కనిపించని కారణంగా రోగ నిర్ధారణ చేయడం కష్టం అవుతున్నది. ఒక వేళ ముందుగా వ్యాధి నిర్ధారణ జరిగితే, చాలా సందర్భాలలో వైద్యంతో నయం చేసే అవకాశం ఉంటుంది. క్యాన్సర్ వ్యాధి లక్షణాలుగా విరోచనాలు, దగ్గు, చర్మంపై మచ్చలు ఏర్పడడం, ఉమ్మితో రక్తం పడడం, రక్తహీనత, రొమ్ములో గడ్డలు, మూత్ర సంబంధ మార్పులు, మలంలో రక్తం పడడం, బీజాలలో గడ్డలు లాంటివి గుర్తించబడతాయి. ఇండియాలో రొమ్ము, గర్భాశయ, ఊపిరితిత్తులు, జీర్ణకోశ, పెద్ద ప్రేగు క్యాన్సర్‌లు మాత్రమే దాదాపు 50 శాతం కనిపిస్తాయి. క్యాన్సర్ వ్యాధి చికిత్సలో ఇమ్యునోథేరపీ, కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, హార్మోన్ థెరపీ, టార్గెటెడ్ థెరపీ, స్టెమ్ సెల్ మార్పిడి, శస్త్రచికిత్స, ప్రిసిషన్ మెడిసిన్ లాంటి విధానాలు వాడతారు.

క్యాన్సర్ నివారణకు జాగ్రత్తలు:

శరీర బరువు నియంత్రణ, మంచి పోషకాహార అలవాటు, శారీరక శ్రమ, టీకాలు వేయించుకోవడం, తీవ్రమైన ఎండ పడకుండా జాగ్రత్తలు, పొగాకు ఉత్పత్తులకు అలవాటుకు దూరంగా ఉండడం, క్రమం తప్పకుండా చెకప్ చేయించుకోవడం, శరీరంలో గడ్డలు కనిపిస్తే వైద్యున్ని సంప్రదించడం వంటి సత్వర జాగ్రత్తలు తీసుకోవడం లాంటి జాగ్రత్తల వల్ల క్యాన్సర్ వ్యాధి నివారించబడుతుంది. దీనికి తోడుగా ఆల్కహాల్ సేవనం, మాదకద్రవ్యాల దుర్వినియోగం, ఆహారలేమి, పోషకాహారలోపం, అసురక్షిత లైంగిక సంబంధాలు, గాలి కాలుష్యం లాంటి కారణాలతో క్యాన్సర్ వ్యాధి రావచ్చనే కనీస అవగాహన కలిగి ఉండాలి.

ఇండియాలో ప్రమాదకరంగా మారిన క్యాన్సర్:

ప్రపంచవ్యాప్తంగా అసంక్రమిత వ్యాధులతో 71 శాతం మరణాలు నమోదు అవుతున్నాయి. ఇండియాలో అసంక్రమిత వ్యాధులతో 63 శాతం మరణాలు జరుగుతుండగా, 9 శాతం మంది క్యాన్సర్ వ్యాధులతో చనిపోతున్నారు. 1975లో ప్రారంభించిన జాతీయ క్యాన్సర్ నియంత్రణ ప్రోగ్రామ్ (నేషనల్ క్యాన్సర్ కంట్రోల్ ప్రోగ్రామ్) ద్వారా క్యాన్సర్‌కు వైద్య సదుపాయాలను దేశవ్యాప్తంగా నెలకొల్పడం, 1984-85 నుంచి నివారణ చర్యలు మరియు తొలి దశలో గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, హంగేరీ, బెల్జియం, కెనడా, డెన్మార్క్, ఐర్లాండ్, యూయస్ లాంటి దేశాలలో క్యాన్సర్ బారిన పడిన వ్యాధిగ్రస్థుల శాతం ఎక్కువగా ఉంది. ప్రపంచ క్యాన్సర్ రోగుల్లో 8.17 శాతం వ్యాధిగ్రస్థులు ఇండియాలోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది. భారత్‌లో 2.25 మిలియన్ల క్యాన్సర్ రోగులు ఉండగా, ప్రతియేటా 1.1 మిలియన్ల క్యాన్సర్ కొత్త కేసులు నమోదు అవుతున్నాయి. వీటిలో దాదాపు 66 శాతం కేసులు క్యాన్సర్ ముదిరిన తరువాతనే బయట పడడంతో వ్యాధిగ్రస్థుడి ప్రాణం కాపాడడం కష్టం అవుతున్నది. ఇండియాలో ప్రతి 8 నిమిషాలకు ఒక మహిళ గర్భాశయ క్యాన్సర్‌తో మరణించడం విచారకరం. భారతీయుల్లో ప్రతి పది మందిలో ఒకరికి తమ జీవితకాలంలో క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, చనిపోయిన ప్రతి 15 మందిలో ఒకరు క్యాన్సర్ వ్యాధితో మరణిస్తున్నారని అంచనా. 2018లో దేశవ్యాప్తంగా 3.18 లక్షల మరణాలు పొగాకు ఉత్పత్తుల అలవాటు కారణ క్యాన్సర్‌తో జరిగాయని తేలింది. పురుషుల్లో 25 శాతం క్యాన్సర్ మరణాలు నోటి, ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో నమోదు కావడం, 25 శాతం క్యాన్సర్ మహిళా మరణాలు రొమ్ము, నోటి క్యాన్సర్‌తో జరుగుతున్నాయి. పొగాకు వాడకంతో 14 రకాల క్యాన్సర్‌లు రావడం గమనించారు.

ప్రాణాంతర క్యాన్సర్ వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహన కలిగి, క్రమశిక్షణ గల జీవనశైలితో ఆరోగ్యకర సమాజ స్థాపనలో భాగస్వాములం అవుదాం. క్యాన్సర్ భూతాన్ని సమాజం నుంచి తరిమి కొడదాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో విజేతగా నిలిచిన భారత మహిళల హాకీ జట్టు

రాంచీ నవంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);సొంతగడ్డపై జరిగిన ప్రతిష్ఠాత్మకమైన ఆసియా చాంపియన్స్ ట్రోఫీ లో భారత మహిళల హాకీ జట్టు విజేతగా నిలిచింది. రాంచీలో ఆదివారం జరిగిన టైటిల్ పోరులో జపాన్ పై 4-0తో గెలుపొంది.. రెండోసారి చాంపియన్‌గా అవతరించింది. మరంగ్ గొమ్మే జైపాల్ సింగ్ అస్ట్రో టర్ఫ్ హాకీ స్టేడియంలో జరిగిన ఫైనల్లో.. భారత ప్లేయర్ల దూకుడు ముందు గట్టి పోటీనిస్తుందనుకున్న జపాన్ జట్టు తేలిపోయింది.సంగీత కుమారి, నేహా గోయల్, లల్రెమ్సియామి, వందనా కటారియాలు తలొక గోల్ చేయడంతో టీమిండియా అలవోకగా గెలుపొందింది. భారత జట్టు 2016లో మొదటిసారి చాంపియన్‌గా నిలిచింది. ఆ ఏడాది సింగపూర్‌లో జరిగిన ఫైనల్లో చైనాను 2-1తో ఓడించి ట్రోఫీని ముద్దాడింది.

దొంగల ముఠా అరెస్ట్

అమరావతి, నవంబర్ 6:: జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను ఇవాళ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు. పాణ్యం చెంచు కాలనీకి చెందిన ఆరుగురు దొంగలను అరెస్ట్ చేయగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు ఎస్పీ రఘువీర్ రెడ్డి వెల్లడించారు.

వారి వద్ద నుంచి రూ.2.10 లక్షల విలువ గల బంగారు, వెండి, మూడు పిడిబాకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముఠా సభ్యులందరూ పాత నేరస్థులుగా పోలీసులు తెలిపారు.

అవినీతి ప్రభుత్వాన్ని అంతం చేద్దాం..!

-తూర్పు జయరెడ్డి -తూర్పు నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి నవంబర్ 06(నేటి నిజం ప్రతినిధి) సంగారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తర్పు జయప్రకాశ్ రెడ్డి కూతురు జయ రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ , కాంగ్రెస్ మేనిసేఫ్టో వివరిస్తూ, అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీని నమోదు చేస్తుందని తెలిపారు. ప్రకటించిన ఆరు గ్యారెంటీతో బిఆర్ఎస్ పార్టీ నాయకుల గుండెలు భయం పట్టుకుందన్నారు. కాంగ్రెస్ మెనీసేఫ్టో కాపీ కొట్టడం బి ఆర్ఎస్ పార్టీకే చెల్లిందని ఎద్దేవా చేశారు. ప్రజలకు సేవ చేసే భాగ్యం తన తండ్రి కి మరోసారి కల్పించాలని వేడుకున్నారు. 9 సంవత్సరాల టిఆర్ఎస్ పార్టీ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. సంగారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి అనేది ఎక్కడ కనిపించడం లేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పేదవారికి డబుల్ బెడ్ రూమ్లు, ఒక్క దళితునికి దళిత బంధు ఇచ్చిన దాఖలా లేవని అన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తామన్నారు. అర్హులైన పేద కుటుంబలకు మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.2500అందజేస్తామన్నారు.ప్రతి పేద కుటుంబానికిరూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారారూ.10 లక్షల ఇన్సూరెన్స్ కల్పిస్తామన్నారు. రైతు బంధు పథకం ద్వారా ప్రతి సంవత్సరానికి రూ.15,000 వేలు అందజేస్తామని అన్నారు. రైతు కూలీలకు రూ.12,000 అందజేయ నున్నట్టు వివరించారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5లక్షలు అందజేస్తామన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్స్ లోపు ఉచిత విద్యుత్, చేయూత ద్వారా నెల వరి పింఛన్ రూ.4000 అందజేయ నున్నామనా న్నారు. రాష్ట్రంలో ప్రతి మహి ళకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ ంలో మండల అధ్యక్షుడు వైప్రభు, ఎంపీపీ మనోజ్ రెడ్డి,ఎంఎ టీసీల ఫోరమ్ అధ్యక్షుడు విజయ భాస్కర్ రెడ్డి, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కృపకుమార్, కాంగ్రెస్ కొండాపూర్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, జనరల్ సెక్రెటరీ నర్సింలు కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ సునీల్,వెంకటేశం, మల్లారెడ్డి,నర్సింహా రెడ్డి గంగారం మాదాపూర్ శివన్నగూ డెం కోనాపూర్‌కాంగ్రెస్ సీనియర్ నాయ కులు నీలి సంగమేశ్వర్ నాయకత్వంలో నేడు మాందాపూర్ లో ఘనం గా స్వాతం పలకడం జరిగింది ఘనంగా స్వాగతం పలకడం జరిగింది ఈ కార్యక్రమ లో గ్రామ ఉపసర్పంచ్ మల్లేశం శంకర్ రెడ్డి లక్ష్మారెడ్డి మహబూబ్ టి రాజు విష్ణువర్ధన్ రెడ్డి టీ అంజయ్య పి భాస్కర్ హనుమంత్ రెడ్డి గోపాల్ గంగారం నాయకులు నర్సింలు గోపాల్ మహేందర్ ఎంపిటిసి కాం తయ్య రాములు విష్ణు హనుమంత రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ అధ్యక్షుడు నర్సింలు ఎంపిటిసి కాంతయ్య గ్రామదర్శిలైన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారువివిధ గ్రామ ల ప్రజలు పెద్ద ఎత్తున మహిళలు భారీ సంఖ్యలో ప్రతి గ్రామంలో బ్రహ్మరథం పట్టారు

నూతన యువ ఓటర్లు ప్రజాస్వామ్యానికి పునాది

-కొత్త ఓటర్లు తొలి ఓటు అనుభూతి పొందాలి...

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా,

మెదక్, నవంబర్ 6:(నేటినిజం ప్రతినిధి):మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సోమవారం స్వీప్ అధ్వర్యంలో లో నిర్వహించిన "యువ ఓటర్ల అవగాహన సదస్సు "లో ముఖ్య అతిథిగా హాజరైన ప్రసంగించారు.విద్యార్థులకు విద్యార్థి హామీ పత్రం ను అందచేసి , విద్యార్థి తల్లితండ్రుల తో ఓటు వేయిస్తామని హామీ పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ విద్యార్థులకు తగు సూచనలు సలహాలను అందించారు. భారత్ ప్రజాస్వామ్య దేశం,ప్రపంచ అన్ని దేశలకంటే భారత దేశం లో ఎక్కువ యువత ఉందని ,నూతన యువ ఓటర్ దేశానికి, ప్రజాస్వామ్యానికి పునాది వంటి వారని అన్నారు.ఓటును నిర్లక్షం చేయరాదని, యువత చైతన్యం కావాలని,రాజకీయ నిర్ణయాధికారం యువత దే,ఓటు అమ్ముకోవడం నేరం ,నూతన ఓటరు ఓటు వేసి ప్రజాస్వామ్యన్ని దేశాన్ని గెలిపించాలని అన్నారు.కొత్త ఓటరు దేశానికి పునాది లాంటి వారనిఇ సి ఐ, 80 సం ;వయస్సు నిండిన వారికి, ఖ.చి.ఆ ఓటర్లకు, ఇంటి వద్దే నుంచి ఓటు హక్కు కల్పించిందని ,యువత వారి తల్లి తండ్రులకు ఓటు గురించి వివరించాలని,,కుల , మత వర్గ ,వర్ణ ,ప్రాంత , భాష లాంటి తారతమ్య భేదాలు లేకుండా ఓటు వేయాలని తెలిపారు. డబ్బు ,మద్యం ,ఏదైనా వస్తువుల పంపిణీ జరిగితే, ఏదైనా పిర్యాదులు ఉంటే ఈ విజిల్ ఆప్ లో పిర్యాదు చేయవచ్చని ,వివరాలు గోప్యంగా గా ఉంటాయతెలిపారు కంట్రోల్ రూం టోల్ ఫ్రీ నంబర్ 1950 ఫోన్ లో పిర్యాదు చేయవచ్చని, అలాగే నామినేషన్ వేసిన అభ్యర్థి యొక్క పూర్తి సమాచారం ఐజఅ (ఎనినీలి ఎనీబీతీ ఇఅజీనిటతిటజీబివ)ఆప్ లో లభ్యం అవుతుందనీ , ఈ ఆప్ నీ, ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చుఅని తెలిపారు. ఓటరు జాబితా లో ఉన్న ఓటర్లాందరికి నవంబర్ 25 వరకు ఓటరు సమాచార స్లిప్స్ ను పంపిణీ చేస్తామని . నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని,ఓటు హక్కు వినియోగించ ుకొనేందుకు పోటో తో ఉన్న ఓటరు కార్డ్ ,లేదా మరో 13 రకాల గుర్తింపు కార్డ్ లో ఏదైనా ఒకదాన్ని పోలింగ్ స్టేషన్ కి తీసుకొని రావాలని తెలిపారు. 13 రకాల గుర్తింపు కార్డ్ లు ,1) ఓటర్ ఐడి కార్డ్ (ఇఖఎఅ)2). ఆధార్ కార్డు,3) మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్డ్ ,4)బ్యాంక్ /పోస్ట్ఆఫీస్ (ఫోటో తో ఉన్నవి) పాస్ బుక్ లు,5) కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డ్ 6) డ్రైవింగ్ లైసెన్స్ 7) పాన్ కార్డు8) జాతీయ జనాభా రిజిస్టరు జారీ చేసిన స్మార్ట్ కార్డ్ 9) భారత పాస్ పోర్ట్10) పోటో తో ఉన్న పింఛన్ పత్రం11)ఉద్యోగులకు కేంద్ర/రాష్ట్ర ప్రభత్వానీ/ ప్రభుత్వ సంస్థలు /పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ లు జారీ చేసిన పోటో గుర్తినీపు కార్డ్ 12) దివ్యంగుల గుర్తినీపు కార్డ్ 13) చట్ట సభల లో సభ్యత్వాన్ని చూపే అధికారిక గుర్తినీపు కార్డ్ లు పై గుర్తింపు కార్డ్ లు తీసుకొని పోలింగ్ స్టేషన్ కి వచ్చి ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి/డి. డబ్లులు.ఓ బ్రహ్మజీ జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్ , విద్యార్థిని విద్యార్థులు ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఐపిసి పార్టీ అంబర్‌పేట్ నియోజకవర్గం అభ్యర్థిగా వాసుదేవరావు

హైదరాబాద్ నవంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఇండియన్ ప్రజా కాంగ్రెస్(ఐపిసి) తరపున అంబర్పేట్ నియోజకవర్గం నుండి తాను పోటీ చేయుచున్నట్లు ఆపార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వాసుదేవరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశం లో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభి వృద్ధి, ప్రజల కోసం, ప్రజల వద్దకు ,ఇండియన్ ప్రజా కాంగ్రెస్, మాతృ ప్రేమతో పరిపాలన దిశగా పయనిస్తుందని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల సమస్యల పరిష్కారానికి ఐపిసి పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు.సంపూర్ణ మధ్యపాన నిషేధం ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఐపిసి పంచసూత్రాలైన మాతృ ప్రేమతో పరిపాలన ప్రతి మనిషికి విద్య వైద్యం ఉచితం భారతదేశ మొత్తం సంపూర్ణ మద్యపాన నిషేధం మతసామరస్యాన్ని పాటిస్తూ గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించడం మానవసేవే మాధవసేవ స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.,ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించలన్నదే ఐపిసి లక్ష్యం అన్నారు. నేడు తెలంగాణా రాష్ట్రము లో మద్యపానం వల్ల ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నట్లు ముఖ్యంగా యువత చెడు మార్గాన వెళుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు వీటికి పరిష్కారం సంపూర్ణ మద్యపాన నిషేధం మే అని తెలిపారు.

సదాశివపేట మండలంలో జోరుగా సాగుతున్న బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



సంగారెడ్డి, నవంబర్ 6: (నేటినిజం ప్రతినిధి):సంగారెడ్డి నియోజకవర్గంలో సదాశివపేట మండలం నాగులపల్లి కోనాపూర్, ఆరుర్ మెలిగిరిపేట, కుతుషీయిపేట్ గ్రామంలో సంగారెడ్డి బి.ఆర్.యస్.పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామంలో పలు కాలనీలలో పర్యటిస్తూ కారుగుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

మంగళ హారతులతో,దప్పు చప్పుళ్ళతో, గజమాలతో అపూర్వ స్వాగతం పలికిన సదాశివపేట మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ మాట్లాడుతూ సీఎం కేసీ ఆర్ సహకారంతో నియోజకవర్గంను అభివృద్ధి చేస్తానని ,సాగు నీటి కోసం నాడు రైతులు అష్ట కష్టాలు పడ్డారని,ఇప్పుడు లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే స్థాయికి చేరామని చెప్పారు. రైతు బంధు సాయాన్ని ఇతర పార్టీల హయాంలో రాంబంధులే తప్ప రైతుబంధు, దళితబంధు లేవని,వ్యవసాయం నిలదొక్కకోవాలానే రైతు బంధు తీసుకువచ్చామని తెలిపారు.నేడు రాష్ట్రంలో భారస ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు లబ్దిపొందని ఇల్లులేదన్నారు. భారాస పార్టీ మరోసారి ఆశీర్వదించాలని కోరారు.60 ఏనీడ్లలో జరగని అభివృద్ధి కేసీఆర్ గారు పదేండ్లలో చేసిచూపారు. దేశానికే ఆదర్శంగా మన తెలంగాణని నిలిపిన ఘనత కేసీఆర్ గారిదన్నారు.గత పది సంవత్సరాల క్రితం తెలంగాణ ఎలా ఉందో..ప్రస్తుతం ఎలా అభివృద్ధి చెందిందో ప్రజలు గమనించాలన్నారు.,

వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్.ను మూడోసారి గెలిపించి దిమ్మతిరిగేలా షాక్ ఇవ్వాలని ప్రజలకు కోరారు .కాంగ్రెస్, బిజెపి వాళ్ళు గ్రామాల్లో ప్రచారానికి వస్తే తెలంగాణకు ఏమిచేసారో చెప్పాలని నిలదీయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

అంగన్వాడి స్టాఫ్‌కు జీతాలు పెంచాలి - చింతామోహన్

తిరుపతి, నవంబర్ 6:మధ్యాహ్న భోజన కార్మికులకు జీతం 6000 నుంచి ఏడు వేలకు. అలాగే అంగన్వాడి వర్కర్లకు 7000 నుంచి పదివేలకు , అదే విధంగా అంగన్వాడీ టీచర్లకు 11 .500 నుంచి 17 వేలకు జీతాలు పెంచాలని. కాంగ్రెస్ మాజీ మంత్రి మరియు ఎంపీ డాక్టర్ చింతా మోహన్ డిమాండ్ చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ నేతలు యార్లపల్లి గోపి, సావిత్రమ్మ, జావేద్, భాస్కర్. నాగరాజ్, పటేల్, సమూరీ భాష తదితరులతో కలిసి చింత మోహన్ మాట్లాడుతూ. బిజెపి పార్టీ ఫండ్ కోసం కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నదని ఆరోపించారు.దీనిపై ప్రధాని మోడీ లేక భాజాపానేత నడ్డాలు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా మన రాష్ట్ర పాలక పార్టీ చేస్తున్న సామాజిక సాధికారత బస్సుయాత్ర మొదలైనప్పటి నుండి దళితులపై దాడులు పెరిగాయన్నారు. రాయలసీమ చుట్టుపక్కల జిల్లాలలో రైతుల పరిస్థితి అధ్వానంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పాలకులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఫార్వేటి మండపాన్ని చూస్తాం- బిజెపి

తిరుపతి, నవంబర్ 6:తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పురావస్తు పరిశోధన శాఖ అనుమతి లేకుండా తిరుమలలో కూల్చేసి. నూతనంగా తిరిగి నిర్మించిన ఫార్వేటి మండపం స్థితి గతి భవిష్యత్తులపై పరిశీలనకు రమ్మని కోరడాన్ని తాము సమతించి , రేపు ఉదయం ఫార్వేటి మండపానికి విచ్చేస్తున్నామని భాజపా నేతలు భాను ప్రకాష్ రెడ్డి , డాక్టర్ శ్రీహరీరావు , వరప్రసాద్ , శరత్ , రవి , నవీన్ తదితరులు వెల్లడించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ. వరంగల్లులోని ఆర్కియాలజీ డిపార్ట్ మెంట్ నిపుణులు కాకతీయ రాజులు నిర్మించిన పురాతన కట్టడాలను కూల్చేయకుండా మరో. 500 సంవత్సరాలు ఆనాటి జ్ఞాపకాలను చెక్కుచెదరనీకుండా ఆల్ట్రేషన్ చేసారని తెలియజేశారు.

చరిత్ర కలిగిన పురాతన కట్టడాలను ఎవరి అనుమతి తీసుకోకుండా కూల్చివేసి , కట్టడం మంచిది కాదన్నారు. పార్వేటి మండపం పునర్ నిర్మాణం పై టిటిడి ఈవో లోటుబాట్లపై చర్చకు రమ్మని పిలిచారని , ఈవో పిలుపు మేరకు తాము విచ్చేస్తున్నామన్నారు. అదేవిధంగా కాకతీయ సామ్రాజ్యం. వరంగల్ లో పురావస్తు శాఖ వారి ఆధ్వర్యంలో పల్లవులు , చోళులు , విజయనగర సామ్రాజ్యాతి పతులు అలనాడు నిర్మించిన కట్టడాలను మరో 500 సంవత్సరాలు చరిత్రలో కొనసాగేలా అప్పటి కట్టడాలకు తిరిగి జీవం పోస్తున్నారని అన్నారు.. టీటీడీ యాజమాన్యం కూడా కాకతీయ రాజ్య పురాతన కట్టడాలను పరిశీలించేందుకు టీటీడీ ని ఆహ్వానిస్తున్నామన్నారు.. వారు ఉపయోగించిన సాంకేతికను వినియోగించి టిటిడి పురాతన కట్టడాలను పరిరక్షించాలని అన్నారు..

అగ్రతారల చెవుల్లో బీజేపీ 'కమలం' పువ్వు

- కాషాయంపై మహిళల నేతల ఆగ్రహం

హైదరాబాద్ నవంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);అగ్రతారల చెవుల్లో బీజేపీ 'కమలం' పువ్వు పెట్టింది. టికెట్ ఆశించిన నాయికలకు కమలం పార్టీ మొండిచెయ్యి చూపించింది. అధ్యక్షా.. అనే పిలుపు కోసం ఆశపడ్డ అలనాటి హీరోయిన్లకు బీజేపీ నిరాశే మిగిల్చింది. రెండో, మూడో జాబితాలోనైనా స్థానం దక్కుతుందని ఆశించినా.. భంగపాటే ఎదురవడంతో పార్టీని వీడే ఆలోచనలో ఉన్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీనితో బీజేపీపై మహిళా నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాషాయం పార్టీలో తమకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని మండిపడుతున్నారు. సికింద్రాబాద్ సీటును మాజీ మేయర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండ కార్తీకారెడ్డి కూడా ఆశించారు. ఆమె సహా మరో నలుగురు మహిళలు కూడా దరఖాస్తు చేసుకున్నారు. జూబ్లీహిల్స్ సీటు కోసం పద్మ, కీర్తి, జీవితారాజశేఖర్ పోటీ పడగా.. వారిని కాదని దీపక్ రెడ్డికి కట్టబెట్టారు. అంబర్‌పేట్ టికెట్ ఆశించిన మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తికి కూడా నిరాశే ఎదురైంది. సనత్‌నగర్ సీటును ఆకుల విజయ కోరగా ఆమెకు నిరాశే మిగిలింది. మాజీ ఎమ్మెల్యే జయసుధ సికింద్రాబాద్ సీటు కోసం దరఖాస్తు చేసుకున్నారు. పార్టీ అగ్రనాయకత్వం జయసుధ సికింద్రాబాద్ నుంచి బరిలో ఉంటారని సంకేతాలివ్వడంతో ఆమె స్థానికుల తోనూ సమావేశమయ్యారు. కానీ చివరకు ఆమెకు బీజేపీ షాకిచ్చిందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు దీంతో మహిళలకు బీజేపీ అన్యాయం చేసిందని విమర్శలు వస్తున్నాయి. బీజేపీ సీనియర్ నాయకురాలు రాములమ్మది మరో కథ. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్నా.. ఆమె అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. పార్టీలో ప్రాధాన్యం తగ్గడంతో ఆగ్రహంతో ఉన్నారు. రాష్ట్రంలో పార్టీ గ్రాఫ్ అమాంతంగా పడిపోవడంతో పోటీ చేసినా ప్రయోజనం ఉండదని ఆమె భావిస్తున్నట్టు సమాచారం.

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విరమించుకోవాలి..

-ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోహనరావు

నవంబర్ 6:శ్రీకాకుళం, నవంబర్ 6:విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రయివేటికరణ ఉపసంహరించుకోవాలని, మీడియాపై కక్ష సాధింపు చర్యలు ఆపాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, కిసాన్ రైతు కాంగ్రెస్ నాయుకులు ఎస్. అన్నాజీరావు, కౌలు రైతు సంఘం నాయుకులు బి.కృష్ణమూర్తి ఎఐటియుసి నాయుకులు చిక్కాల.గోవిందరావు డిమాండ్ చేశారు.

కేంద్ర మోడీ ప్రభుత్వ రైతాంగ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక సంఘీభావ దినం సందర్భంగా అఖిలపక్ష రైతు కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో సోమవారం శ్రీకాకుళంలో అంబేద్కర్ జంక్షన్ వద్ద నిరసన ధర్నా చేపట్టారు. న్యూస్ క్లిక్ పై పెట్టిన అక్రమ కేసుల ఎఫ్ఎస్ఐఆర్ కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 1000 రోజులుగా నిరాహారదీక్షలు చేపడుతున్నారని తెలిపారు. ఈ ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమం ప్రజా ఉద్యమంగా, అన్ని ప్రజా సంఘాల ఉద్యమంగా నడుస్తోందని అన్నారు. నిరంతరంగా పోరాటం జరుగుతున్నందున ఇప్పటి వరకు ప్రైవేటీకరణ చెయ్యటం మోడీ ప్రభుత్వానికి సాధ్యం కాలేదన్నారు. దేశంలో అన్ని ప్రభుత్వ,ప్రయివేటు స్టీల్ ప్లాంట్ లకు స్వంత గనులు ఉన్నాయని కానీ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కు స్వంత గనులు కేటాయించడం లేదని తెలిపారు. మూడు లక్షల కోట్ల రూపాయలు విలువైన ఉక్కు కర్మాగారాన్ని చౌకగా విదేశి పోస్కోకు, అదానీకి అప్పగించాలని మోడి శతవిధాల ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కార్మిక, రైతు, ప్రజా ఉద్యమాలకు అండగా నిలుస్తూ, ప్రత్యేకించి మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతు ఐక్య ఉద్యమానికి మద్దతుగా నిలబడిన న్యూస్ క్లిక్ వార్త ఛానల్ పై మోడీ ప్రభుత్వం కక్ష కట్టిందని అన్నారు. రాజ్యాంగం అనుమతించిన భావ ప్రకటనా స్వేచ్ఛను కూడా మోడీ ప్రభుత్వం కాలరాసింది. న్యూస్ క్లిక్ జర్నలిస్టులు ప్రబీర్ పురకాయస్త, అమిత్ చక్రవర్తులపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేసి జైల్లో పెట్టింది. జర్నలిస్టులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించి వారిని విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. రైతు ఉద్యమాన్ని మోడీ ప్రభుత్వం జాతి వ్యతిరేకమైనదిగాను, ఈ ఉద్యమానికి విదేశాల నుండి, ఉగ్రవాదుల నుండి నిధులు వస్తున్నాయని తప్పుడు ఆరోపణలు చేస్తుందన్నారు. ఈ అసంబద్ధమైన ప్రచారాన్ని మోడీ ప్రభుత్వం మానుకోవాలని, న్యూస్ క్లిక్ వార్తా సంస్థకు చైనా నుండి నిధులు వచ్చాయని, ఆ నిధులను ఆ సంస్థ రైతు ఉద్యమానికి ఖర్చు పెట్టిందన్న తప్పుడు ఆరోపణలను వారు ఖండించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అదానీ,అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతూ కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తూ కార్మిక, కర్షకులకు ద్రోహం చేస్తుందని అన్నారు. కార్మిక హక్కులు కాలరాస్తూ పెట్టుబడిదారులకు కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చేవిధంగా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు తెచ్చిందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రజల త్యాగాలతో జాతి నిర్మించుకున్న ప్రభుత్వరంగ పరిశ్రమలు, రైల్వేలు, బ్యాంకులు, ఎల్.ఐ.సి, రక్షణ రంగం, గనులు, ప్రకృతి వనరులు ఒక్కమాటలో చెప్పాలంటే దేశ ఆర్థిక సర్వస్వాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రైవేటీకరణను వేగవంతంగా అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక రైతు సంఘాలు నాయుకులు బి.కృష్ణమూర్తి, అల్లు.సత్యనారాయణ, ఎన్.గణపతి, ఎమ్.ఆదినారాయణ మూర్తి, హెచ్.ఈశ్వరరావు, కె.సూరయ్య, జి.అమరావతి, పి.గోపి, ఎమ్.రమణ, అశోక్,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్బాల్ క్రీడాకారిణి భాగ్యమ్మను అభినందిందించిన - జిల్లా కలక్టర్ రాజర్షి షా

గత నెల 15 నుండి నవంబరు రెండో తేదీ వరకు బెంగుళూరులో నిర్వహించిన జాతీయస్థాయి కర్ణాటక ఉమెన్స్ ఫుట్బాల్ లీగ్ పోటీలలో మన రాష్ట్రం నుండి ఫుట్బాల్ క్రీడాకారిణి భాగ్యమ్మ పాల్గొని అందులో మంచి ప్రతిభ కనబరిచి జట్టును రెండో స్థానంలో నిలపడంతోపాటు ఏప్రిల్ 1 నుండి మొదలయ్యే భారత మహిళల ఫుట్బాల్ పోటీలకు ఎంపిక కావడం మన జిల్లాకే గర్వకారణం. ప్రస్తుతం భాగ్యమ్మ ఫుట్బాల్ కోచ్గా మెడక్ లో చిన్నారులకు శిక్షణ ఇస్తుంది. సోమవారం జిల్లా కలెక్టర్ గారు పిలిపించి ఆమెను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి నాగరాజు పాల్గొన్నారు.

'ఆయుర్వేదం ఫర్ వన్ హెల్త్' అనే ప్రపంచ సందేశంతో దేశవ్యాప్తంగా బైకర్స్ ర్యాలీ

న్యూఢిల్లీ, నవంబర్ 6:'ఒకే ఆరోగ్యం కోసం ఆయుర్వేదం' అనే ప్రపంచ సందేశంతో దేశవ్యాప్తంగా 11 నగరాల్లో బైకర్స్ ర్యాలీ విజయవంతంగా నిర్వహించబడింది. దేశవ్యాప్తంగా ఉన్న యువత ఈ ప్రచారంలో భాగమై ఆయుర్వేదాన్ని తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని దేశప్రజలందరికీ పిలుపునిచ్చారు. ఆయుర్వేద దినోత్సవం 'ఆయుర్వేదం ఫర్ వన్ హెల్త్' అనే ప్రపంచ సందేశంతో దేశవ్యాప్తంగా యువతను కనెక్ట్ చేయడం మరియు దాని గొప్ప వారసత్వం మరియు ప్రజా సంక్షేమ తత్వశాస్త్రంతో ఆయుర్వేద సమగ్ర విధానాన్ని ప్రోత్సహించడం ఈ ర్యాలీల ప్రధాన లక్ష్యం.

ఢిల్లీ మరియు పాటియాలలోని సెంట్రల్ ఆయుర్వేద పరిశోధనా సంస్థ (అంఖీఏ), లక్నో, నాగ్‌పూర్, జైపూర్, విజయవాడ (విశాఖపట్నం), తిరువనంతపురం మరియు అహ్మదాబాద్‌లోని జాతీయ ఆయుర్వేద పరిశోధనా సంస్థ (ఖీంఖీఏ), డాక్టర్ ం. లక్ష్మీపతి జాతీయ ఆయుర్వేద పరిశోధనా సంస్థ మరియు కెప్టెన్ శ్రీనివాస్ మూర్తి సెంట్రల్ ఆయుర్వేదిక్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, చెన్నై మరియు ఔఏఓఊ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ హెరిటేజ్) హైదరాబాద్, దేశవ్యాప్తంగా బైకర్లను కనెక్ట్ చేయడం ద్వారా ప్రచారానికి మద్దతు ఇచ్చాయి. దేశవ్యాప్తంగా ఉన్న యువ బైకర్లు ఈ ర్యాలీలలో చేరి ప్రచారానికి మద్దతు పలికారు. ఆయుష్ మంత్రిత్వ శాఖ యొక్క ఈ చొరవలో, దేశవ్యాప్తంగా ఉన్న బైకర్లు ముందుకు వచ్చి పదకొండు వేర్వేరు నగరాల్లో బైకర్ గ్రూపుల కాన్వాయ్‌ను తీసుకొని 'ఒక ఆరోగ్యం కోసం ఆయుర్వేదం' సందేశాన్ని ప్రజలకు వ్యాప్తి చేశారు. ఢిల్లీకి చెందిన అనాస్ మరియు శివమ్ నేతృత్వంలోని ట్విన్ నోమాడ్స్ బైకర్ క్లబ్, విశాఖపట్నం నుండి డ్రాగన్ జెడ్ క్లబ్‌కు చెందిన కిరణ్ పోలిపల్లి మరియు తమిళనాడు బైకర్స్ అసోసియేషన్ఖఔంఓ – చెన్నై సభ్యుడు ఓస్వాల్డ్ స్మిత్ డి, మినిస్ట్రీ యొక్క ఈ దేశవ్యాప్త ప్రచారంలో అందరూ కలిసి వచ్చారు. ఆయుష్. దేశవ్యాప్తంగా ఉన్న లెక్కలేనన్ని బైకర్లను కనెక్ట్ చేసి, ఆయుర్వేద ఆలోచనను ప్రపంచ ఆలోచనగా మార్చే సందేశాన్ని అందించారు.

మహిళా సైనికులు, నావికులు & వైమానిక యోధుల కోసం ప్రసూతి, శిశు సంరక్షణ & చైల్డ్ అడాప్షన్ లీవ్ పొడిగింపు

న్యూఢిల్లీ, నవంబర్ 6:సాయుధ దళాలలోని మహిళా సైనికులు, నావికులు మరియు వైమానిక యోధుల కోసం ప్రసూతి, చైల్డ్ కేర్ మరియు చైల్డ్ అడాప్షన్ లీవ్‌ల నిబంధనల పొడిగింపు ప్రతిపాదనను రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఆమోదించారు. నిబంధనలను జారీ చేయడంతో, మిలిటరీలోని మహిళలందరికీ, ఒకరు అధికారి అయినా లేదా మరేదైనా ర్యాంక్ అయినా సమానంగా వర్తిస్తుంది.

ర్యాంకులతో సంబంధం లేకుండా సాయుధ దళాలలో మహిళలందరినీ కలుపుకొని పోవాలనే రక్షా మంత్రి దృష్టికి అనుగుణంగా ఈ నిర్ణయం ఉంది. సాయుధ బలగాలకు సంబంధించిన మహిళల-నిర్దిష్ట కుటుంబ మరియు సామాజిక సమస్యలతో వ్యవహరించడంలో సెలవు నియమాల పొడిగింపు చాలా దూరంగా ఉంటుంది. ఈ చర్య సైన్యంలోని మహిళల పని పరిస్థితులను మెరుగుపరుస్తుంది మరియు వృత్తిపరమైన మరియు కుటుంబ జీవిత రంగాలను మెరుగైన రీతిలో సమతుల్యం చేయడానికి వారికి సహాయపడుతుంది.

నారీ శక్తిని ఉపయోగించుకోవడంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం నిబద్ధతతో, మూడు సేవలు మహిళలను సైనికులు, నావికులు మరియు వైమానిక యోధులుగా చేర్చడం ద్వారా ఒక నమూనా మార్పుకు నాయకత్వం వహించాయి. మహిళా అగ్నివీర్‌ల నియామకంతో, దేశంలోని భూమి, సముద్ర మరియు వాయు సరిహద్దులను రక్షించడానికి మహిళా సైనికులు, నావికులు మరియు వైమానిక యోధుల శౌర్యం, అంకితభావం మరియు దేశభక్తితో సాయుధ దళాలకు సాధికారత లభిస్తుంది.

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన యుద్ధభూమి అయిన సియాచిన్‌లో ఆపరేషన్‌లో మోహరించడం నుండి యుద్ధనౌకలలో నియమించబడటం మరియు ఆకాశంలో ఆధిపత్యం చెలాయించడం వరకు, భారతీయ మహిళలు ఇప్పుడు సాయుధ దళాలలోని దాదాపు ప్రతి రంగంలో అడ్డంకులను ఛేదిస్తున్నారు. 2019లో, కార్ప్స్ ఆఫ్ మిలిటరీ పోలీస్‌లో సైనికులుగా ఇండియన్ ఆర్మీలో మహిళలను నియమించడం ద్వారా కూడా ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించారు. రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఎల్లప్పుడూ మహిళలు ప్రతి రంగంలో తమ పురుషులతో సమానంగా ఉండాలని అభిప్రాయపడ్డారు.

రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర పోషించడంలో టిడిపి విఫలం - పురందేశ్వరి

అమరావతి, నవంబర్ 6:శ్రీ సత్యసాయి బ్యూరో నవంబర్ 06: (ప్రభన్యూస్) ? రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించడంలో రాష్ట్రంలోని ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్ష పాత్ర పోషించకపోవడంతోనే తాను వైకాపా విధానాలపైన మాట్లాడడం జరుగుతోందని పురందేశ్వరి తెలిపారు. అంత మాత్రాన తాను టిడిపికి కోవర్టుగా ఎలా అవుతానని ఆమె ప్రశ్నించారు. సోమవారం శ్రీ సత్య సాయి జిల్లా పర్యటనలో భాగంగా పురందేశ్వరి పుట్టపర్తి జిల్లా కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆమె పై విధంగా స్పందించారు. తాను రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవిని చేపట్టిన అనంతరం రాష్ట్రంలోని జిల్లాల పర్యటన చేయాలనే ఆలోచనలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లాకు విచ్చేయడం జరిగిందన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా అంటేనే నందమూరి వంశానికి ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు. ముఖ్యంగా తన తండ్రి స్వర్గీయ నందమూరి తారక రామారావును ఈ జిల్లా ప్రజలు చాలా ప్రేమించారని ఆమె గుర్తు చేసుకున్నారు. ఒకరకంగా తాను శ్రీ సత్యసాయి జిల్లాలోకి రాగానే తన తండ్రి ఎన్టీ రామారావు ఆశీర్వాదం తనకు లభించినట్లుగా భావిస్తున్నానన్నారు. నందమూరి వంశం జిల్లా ప్రజలకు రుణపడి ఉన్నాదని ఆమె అన్నారు. కాగా రాష్ట్రం విడిపోయిన అనంతరం కొత్త రాష్ట్రంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తూ అక్షర క్రమంలోనే కాకుండా అభివృద్ధి పరంగా కూడా ఆంధ్ర రాష్ట్రాన్ని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో కేంద్రంలోని మోడీ నాయకత్వ ప్రభుత్వం హితోదికంగా రాష్ట్రానికి నిధులు ఇవ్వడం జరుగుతోందన్నారు.

ముఖ్యంగా పాతిక లక్షల పక్కా గృహాలను మంజూరు చేయగా గత ప్రభుత్వం కేవలం 3 ఇళ్లను మాత్రమే నిర్మించింది. ఈ ప్రభుత్వం ఏ మేరకు ఇళ్లను నిర్మించిందో ప్రజలే చెప్పాలన్నారు. ఇదే సందర్భంలో శ్రీ సత్య సాయి జిల్లాలోని హిందూపురం పట్టణం లో సుమారు 2.50 లక్షల మంది జనాభాగా ఉండగా తాగునీటి సమస్య పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద 195 కోట్ల రూపాయలు నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. పెనుకొండ వద్ద గల గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి పైప్లైన్ల ద్వారా హిందూపురం కు తాగునీరు అందించేందుకు కేంద్ర ప్రభుత్వమే ముందుకు వచ్చిందని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదే సందర్భంలో జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణం కోసం వందల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఇందులో 42 జాతీయ రహదారికి రూ.600 కోట్లు ఇచ్చి ధర్మవరం, కదిరి నియోజకవర్గం లో పనులు చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా పెనుకొండ, మడకశిర నియోజకవర్గం కొడికొండ చెక్పోస్ట్ నుంచి కర్ణాటకలోని శిర వరకు రోడ్డు నిర్మాణం కు నిధులు ఇవ్వడం తెలిసిందేనన్నారు. ఇంకా సర్వ శిక్ష అభియాన్ కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులకు, విద్యార్థినులకు ఉచిత దుస్తులు, ఉచిత బూట్లు ,పుస్తకాలు పంపిణీ చేశారని పురందేశ్వరి వివరించారు .ఇలా రాష్ట్రంలోని అన్ని విషయాలలో కూడా కేంద్ర ప్రభుత్వమే సహాయపడుతుందే తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసింది అంటూ ఏమీ లేదు .కానీ అనేక పథకాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి పేరు పెట్టుకోవడం జరిగిందని ఆమె తెలిపారు.

పెరాల్సిస్‌తో బాధపడుతున్న వ్యక్తికి హెల్ టాటా మణి ట్రస్ట్ ఆర్థిక సహాయం

విజయవాడ నవంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్); గత సంవసత్సర కాలంగా పెరాల్సిస్ తో బాదపడుతున్న విజయవాడకు చెందినా రవికి హెల్ టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ మానవతా దృక్పదం తో దాతలనుంది విరాలు సేకరించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించింది. ఈ సందర్భంగా ట్రస్ట్ లో వ్యవస్థాపక చైర్‌పర్సన్ డా.కాకుమాను జ్యోతి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి,పేదలకు హెల్ టాటా మణి ఛారిటబుల్ అన్నివేళల అందుబాటులో ఉంటూ మానవతా దృక్పదంతో సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కరుయక్రమం లో సంస్థ సభ్యులు డా. .పి. ఉషారాణి, పి.జగదీష్ కుమార్, డా..ప్రవీణ్ కుమార్ కాకుమాను, డా.బి.శ్రీనివాస రెడ్డి, ప్రవీణ్ ఎస్.కె., పి.జగదీష్ కుమార్, పి.ఉషారాణి తదితరులు పాలొన్నారు. ఏవరైనా ఆపదలో ఉంటె 7093558833,939 6692883 ఫోన్ నంబర్ లను సంప్రదించాలని కోరారు.

ఇంటి వద్ద నుంచే అరచేతిలో డిస్కం సేవలు-మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి

తిరుపతి, నవంబర్ 6:డిస్కంల పరిధిలో వినియోగదారులు, రైతులకు అవసరమైన అన్ని రకాల సేవలు పారదర్శకంగా, వేగంగా అందించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది..అందులో భాగంగా సోమవారం విద్యుత్ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి విద్యుత్తు వినియోగదారుల కోసం డిస్కం రూపొందించిన రైతు నేస్తం, వాట్స్ అప్, చాట్ బాట్ యాప్ లను ఆవిష్కరించారు. వినియోగదారులు విద్యుత్తు శాఖకు సంబంధించి అన్ని రకాల సేవల కోసం 9133331912 వాట్స్ యాప్ చేయండి?ఇంటి నుంచి సేవలు పొందండి..అంటూ మంత్రి పెద్దిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమం లో మంత్రి తో పాటు డిప్యూటీ సి ఎం నారాయణ స్వామి, డిస్కం సి ఎం డి సంతోష రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రా రెడ్డి తన క్యాంప్ కార్యాలయం లో మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాం లో కొత్త విద్యుత్తు సర్వీసుల కోసం ఆఫీస్ ల చుట్టూ తిరిగే వారన్నారు. కొత్త సర్వీస్ కావాలంటే వినియోగదారులు నానా అవస్థలు పడే వారని విమర్శించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని సత్వరం, వేగంగా, పారదర్శకంగా రైతులకు అవసరమైన కొత్త విద్యుత్తు సర్వీసులకు దరకాస్తూ చేసిన వెంటనే 30 రోజుల వ్యవధిలో కొత్త విద్యుత్తు కనెక్షన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు..గత ప్రభుత్వ హయాంలో ఎన్నో విద్యుత్తు కనెక్షన్ల కోసం ధరకాస్తులు పెండింగ్ లో వుండేవన్నారు. దీనిపై ఇటీవల ముగ్గురు సి ఎం డి లతో సమీక్షలు చేసి పెండింగ్ ధరకాస్తులు పరిస్కారం చేశామన్నారు.గత నాలుగు సంవత్సరాల కాలం లో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం లో 3,70,196 కోట్ల విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. అదే టీడీపీ ప్రభుత్వం అధికారం దిగి పోయే రోజుకు 1,15,529 ధరకాస్తులు పెండింగ్ లో ఉండగా మా ప్రభుత్వం హయాం లో ఇప్పటి వరకు పెండింగ్ ధరకాస్తులు పూర్తిగా పరిష్కరించి రైతు ప్రభుత్వం గా పేరు తెచుకున్నామని చెప్పారు. అలాగే తాము ఇప్పటివరకు కొత్త విద్యుత్తు సర్వీస్ ల కోసం 3 డిస్కం ల పరిధిలో రూ 16 వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. అయితే టీడీపీ ప్రభుత్వం 5 సంవత్సరాల కాలం లో రూ 1478 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. ఎక్కడైనా ట్రాన్స్ ఫార్మర్ కాలిన, పేలిన, మరమ్మతులకు గురైనా గ్రామీణ ప్రాంతాల్లో అయితే 48 గంటలు, పట్టణ ప్రాంతాల్లో అయితే 24 గంటల్లో పరిస్కారం చేయడం జరుగుతుందన్నారు. ఈ యాప్ ఆవిష్కరణ సమావేశం లో ఎస్ ఈ కృష్ణా రెడ్డి, టీటీడీ పాలక మండలి సభ్యులు అశోక్ కుమార్, డిస్కం డైరెక్టర్ సుబ్బరాజు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు భారీ బందోబస్తు.. సీపీ రెమా రాజేశ్వరి

కరీంనగర్, నవంబర్ 6:రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపల్లి జిల్లా పర్యటన నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి తెలియజేశారు. ఇవాళ పెద్దపల్లి జిల్లాల్లి లలో సీఎం కేసీఆర్ బహిరంగ సభలు ఉంటాయన్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమం లో ఏసీపీ ఎడ్ల మహేష్, సీఐలు అనిల్, జగదీష్,సత్యనారాయణ,ఎస్ఐమ హేందర్‌తోపాటుపలువురు పాల్గొన్నారు.

కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడు తూ మం గళవారం రామగుండం కమిషనరేట్ పరిధిలో మందమర్రి, మంథని, పెద్దపల్లి లో ఏసీపీ ఎడ్ల మహేష్, సీఐలు అనిల్, జగదీష్,సత్యనారాయణ,ఎస్ఐమ హేందర్‌తోపాటుపలువురు పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వ దివ్యాంగు సంక్షేమ సంస్కరణలు సున్నిత ఆందోళనతో ప్రేరేపించబడ్డాయి- డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, నవంబర్ 6:కేంద్ర రాష్ట్ర మంత్రి (స్వతంత్ర బాధ్యత) సైన్స్ ఉ టెక్నాలజీ; రాష్ట్ర మంత్రి (స్వతంత్ర బాధ్యత) ఎర్త్ సైన్సెస్; ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం చేపట్టిన దివ్యాంగ సంక్షేమ సంస్కరణలు సున్నిత నిబద్ధతతో స్ఫూర్తి పొందాయని, తీసుకున్న వెంటనే ఆయన చేసిన ప్రకటనకు అనుగుణంగానే ఉన్నాయని పీఎంవో, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అణుశక్తి మరియు అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ప్రధానమంత్రి హోదాలో తన ప్రభుత్వం సమాజంలోని వర్గాలకు కట్టుబడి ఉంటుందని గతంలో వరుసగా వచ్చిన ప్రభుత్వాలు ఇంతవరకు తగిన ప్రాధాన్యత మరియు శ్రద్ధ ఇవ్వలేదు.

ఏడబ్ల్ యూనియన్ టెరిటరీలోని రియాసిలో జరిగిన 'దివ్యాంగ్ సశక్తికరణ్ సమ్మేళన్'లో డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రసంగిస్తూ, ప్రధానమంత్రిగా ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి, దివ్యాంగుల సంక్షేమం కోసం ఆయన కొన్ని కఠినమైన చర్యలు తీసుకున్నారని అన్నారు. దివ్యాంగులకు సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సిఎస్ఇ)లో ఫీజు మినహాయింపు, దివ్యాంగులకు సిఎస్ఇ క్వాలిఫైయింగ్ కోసం హోమ్ కేడర్‌తో పాటు క్యాడర్ ప్రాధాన్యత యొక్క అదనపు ఎంపిక, దివ్యాంగులకు రిజర్వేషన్‌ను 3 శాతం నుండి 4 శాతానికి పెంపు, తల్లిదండ్రులకు దివ్యాంగుల ప్రత్యేక భత్యం పెంపు మొదలైనవి. ఈ చర్యలు ప్రభుత్వ ఉద్యోగాలలో దివ్యాంగులకు తగినంత అవకాశాలను అందించడానికి ఉద్దేశించబడ్డాయి, ప్రభుత్వ రంగంలో చేరిక మరియు వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తాయి.దివ్యాంగులకు సమాన అవకాశాలు మరియు కీలకమైన ప్రభుత్వ సేవలకు ప్రాప్యత ఉన్న సమ్మిళిత మరియు సమానమైన సమాజాన్ని పెంపొందించడానికి ఈ ప్రతి దశ ప్రభుత్వ అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందని డాక్టర్ జితేంద్ర సింగ్ ఉద్ఘాటించారు.

మరింత అందుబాటులో ఉండే మరియు సమ్మిళిత భారతదేశం కోసం ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దృష్టిని మంత్రి ప్రశంసించారు. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (ఖఓజజ)లో మోదీ ప్రభుత్వం 10 కోట్ల ఒఖఉ (లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్) సిలిండర్లను పంపిణీ చేసిందని, ఇది ఒక ముఖ్యమైన విజయమని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. స్వచ్ఛ భారత్ అభియాన్‌కు ప్రభుత్వం నిర్విరామ అంకితభావంతో దేశ వ్యాప్తంగా 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించామని ఆయన అన్నారు. లక్షలాది మంది భారతీయుల జీవన నాణ్యతను మెరుగుపరచడం

భువనగిరి అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

– బిజెపి అభ్యర్థి, గూడూరు నారాయణరెడ్డి

యదాద్రి భువనగిరి నవంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్):భువనగిరినియోజకవర్గఅభివృద్ధి కేవలం బిజెపి తోనే సాధ్యమవుతుందని, ఒక అవకాశం ఇస్తే అభివృద్ధి ఏంటో ఏమిటో చేసి చూపెడతామని బిజెపి అభ్యర్థి కూడా గూడూరు నారాయణరెడ్డిఅన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగాఈ రోజు భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామంలో భువనగిరి బి జె పి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలతో ర్యాలీ గా వెళ్లి బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు

.ఈ సందర్భంగా గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ, పైళ్ళ శేఖర్ రెడ్డి అసమర్థత వల్ల భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందడంలో కుంటుపడిందని, హైదరాబాద్ కు కూత వేటు దూరంలో ఉండి ఎంతో అభివృద్ధి చెందాల్సిన భువనగిరి నియోజకవర్గం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని, ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత పెరిగిందని, రెండు పర్యాయాలు ఎమ్మెల్యే అయినప్పటికీ శేఖర్ రెడ్డి భువనగిరికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలనీ తేలేకపోవడం అసమర్థ పాలన కు నిదర్శనమని,పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందాల్సిన భువనగిరిలో ఐటీ మరియు ఇతర పరిశ్రమలు రాకపోవడానికి పదేళ్లుగా ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి ప్రజా సమస్యలపై మౌనం వహించడమేనని, ఇసుక , గుట్టలను కబ్జా చేసి స్వలాభం చుసాదే తప్పా ప్రజా సమస్యలను పట్టించుకోలేదని,శేఖర్ రెడ్డి కి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. బస్వా పూర్ గ్రామ ప్రజలు తమ ఓటు ద్వారా ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇస్తే నిరుద్యోగులకు ఉపాధి కలిగేలా ఇక్కడికి ఐటీ హబ్ ఏర్పాటు చేసి 30వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తానని తద్వారా అక్కడ ఇంకా ఇతర సేవలకు 60 వేల మందికి పరోక్షంగా ఉపాధి దొరుకుతుందని అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన నెల లోపల గ్రామానికి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయిస్తానని, భువనగిరి కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను స్వంత నిధులతో నాణ్యత ప్రమాణాలతో ఏర్పాటు చేయిస్తానని, ట్రిబుల్ ఆర్ లో సన్న చిన్నకారు రైతులకు అన్యాయం జరిగిందని వారికి న్యాయం జరిగేలా చూస్తానని, బీ ఎన్ తిమ్మాపూర్ గ్రామస్థులకు అండగా ఉండి వారికి న్యాయం జరిగేలా చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మాటురి అనిల్, కడారి వెంకటేష్, ఉడుత చంటి బాబు, దూసరి మహేష్, దుర్గపతి శ్రీను, శ్రీకాంత్, మచ్చ విష్ణు,మచ్చ శివకుమార్,పులి స్వామి, ఉడుత గణేష్,పులి ప్రదీప్, పులి సాయి బాబు, దుసరి గణేష్, ఇండ్ల మహేష్, రాసాల శివలింగయ్య, రాసాల వీరకుమార్, మాటురి సాయి, ఉడుత భార్గవ్, అరుముళ్ళ ఆంజనేయులు, నరాల మల్లేష్, కావడి నూతన్, రాసాలా శ్రీకాంత్, మచ్చ రమేష్, రాసాల రామ్, రాసాల నవీన్, తుమ్మల భాను, రాసాల శ్రీకాంత్, మచ్చ వెంకటయ్య, మాటూరి అరుణ్ కుమార్, ఉడుత బాలస్వామి, ఉడుత కిరణ్, దుసరి కిరణ్, దూసరీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆమన్ గల్ జాతీయ రహదారిలో రేషన్ రవాణా లారీని ఆకస్మికంగా తనిఖీ

–పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్

రంగా రెడ్డి నవంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);గిడ్డంగి నుంచి చౌక దుకాణాల కు రేషన్ చెర వేసే రవాణా లో పారదర్శకత కు ప్రధమ ప్రాధాన్యం అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు సోమవారం నాడు ఆయన ఆమన్ గల్ జాతీయ రహదారి లో రేషన్ రవాణా లారీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడ ఽతూ..గోడౌన్ నుంచి రేషన్ దుకాణాల కు బియ్యం చేరవేసే లారీలు జీ పి ఎస్ సాంకేతిక తో అనుసంధానం చేయబడి ఉంటాయన్నారు. ఆయా లారీల కదలికల పై ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందన్నారు. అంతేగాక గుత్తేదారు కూడా అనుమతించిన వాహనాలను మాత్రమే రవాణా కు ఉపయోగించాలన్న నిబంధన ఉందన్నారు. చౌక దుకాణాల కు ప్రజా పంపిణీ బియ్యం సకాలం లో చేరేలా చర్యలు చేపడుతున్నట్టు వివరించారు

మహిళల మద్దతు మళ్లీ విజయం తథ్యం

–అంబర్ పేట్ టిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్

–తిలక్‌నగర్‌లో పలువురు మహిళలు బీఆర్ఎస్‌లో చేరిక

హైదరాబాద్ నవంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); మహిళల ఆదరణతో మళ్లీ టిఆర్ఎస్ విజయం సాధిస్తుందని అంబర్పేట బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ అన్నారు. నల్లకుంట డివిజన్, తిలక్ నగర్ లో జరిగిన పార్టీ ప్రచారకార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, డివిజన్ ప్రెసిడెంట్ మేడి ప్రసాద్ సమక్షంలో తిలక్ నగర్ నుండి పెద్ద ఎత్తున మహిళలు బీఆర్ఎస్ లో చేరారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కండువ కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. సీ ఎం శ్రీ కేసీఆర్ పేదలకు, ప్రత్యేకంగా మఽహిళలకు అందిస్తున్న సంక్షేమం, మరియు ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ ఆదరణ చూసి ఆకర్షితులమై తామం దారం బీఆర్ఎస్ కు మద్దత్తు ఇవ్వాలని, పార్టీలో చేరినట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ పేదలు, మహిళల పక్షపాతి అని, అందుకే వారి సంక్షేమం కోసం గతంలో ఎన్నడూ చూడని పథకాలు అందించి అండగా నిలిచారని, తిరిగి మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాడ్డాక వీరికి మరింతగా మేలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళా నేతలు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జి20 న్యూఢిల్లీ నాయకుల డిక్లరేషన్‌లో పేర్కొన్న విధంగా "సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై వేగవంతమైన పురోగతి" పై వర్క్‌షాప్

న్యూఢిల్లీ, నవంబర్ 6:ఐఎంఎ ఆయోగ్ రేపు 6 నవంబర్ 2023 (సోమవారం)న న్యూ ఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో "దేశీయ స్వీకరణ మరియు అమలు కోసం స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై వేగవంతమైన పురోగతి'' అనే అంశంపై వర్క్‌షాప్‌ను నిర్వహిస్తోంది. ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్ మరియు సెంటర్ ఫర్ సోషల్ అండ్ ఎకనామిక్ ప్రోగ్రెస్ (ఆూఇఖ)తో కలిసి వర్క్‌షాప్ నిర్వహించబడుతోంది. జి20 న్యూఢిల్లీ లీడర్స్ డిక్లరేషన్ (ఔఆఒఆ)లో చర్చించబడిన 10 థీమ్‌లపై ప్లాన్ చేసిన ఉ20 ఫీడర్ థీమాటిక్ వర్క్‌షాప్‌ల సిరీస్‌లో ఇది ఐదవది.

సబ్జెక్ట్ నిపుణులు, థింక్-ట్యాంక్ ప్రతినిధులు, విద్యాసంస్థలు మరియు ఇతర వాటాదారులు కీలకమైన అంశాలపై చర్చిస్తారు, ప్రతి ఒక్కరు భారతదేశంలో ాఆఉల పురోగతిని ముందుకు తీసుకెళ్లడానికి అంకితం చేస్తారు. ప్రారంభ ప్లీనరీ సెషన్, "పోషకాహారం, ఆరోగ్యం మరియు విద్య: ప్రధాన మానవ మూలధనం మరియు శ్రేయస్సు" అనే శీర్షికతో, దిగువ పేర్కొన్న మూడు విభాగాలు అనుసరించబడతాయి, ఇవి నిర్దిష్ట ాఆఉ ప్రాధాన్యతలను పరిశీలిస్తాయి.

ఆకలి మరియు పోషకాహార లోపాన్ని తొలగించడం: సరసమైన, సురక్షితమైన, పోషకమైన మరియు ఆరోగ్యకరమైన ఆహారాలకు ప్రాప్యతను ప్రారంభించడం మరియు వాతావరణాన్ని తట్టుకోగల మరియు పోషకమైన ధాన్యాలపై పరిశోధన సహకారాన్ని బలోపేతం చేయడం.

అందరికీ మంచి ఆరోగ్యాన్ని అందించడం: – మహమ్మారి మరియు అంటు వ్యాధుల నియంత్రణకు సంసిద్ధత మరియు వన్-హెల్త్ విధానాన్ని పెంపొందించడంతో సహా మంచి ఆరోగ్యాన్ని పెంపొందించడానికి సేవలను బలోపేతం చేసే మార్గాలపై దృష్టి సారించింది.

నాణ్యమైన విద్యను అందించడం: – సమ్మిళిత, అధిక-నాణ్యత విద్య మరియు నైపుణ్యాల శిక్షణ అందించడానికి వ్యూహాలు.

వర్క్‌షాప్‌ను హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహిస్తున్నారు. దాదాపు 40 మంది మేధావులు, విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొంటారు. రాష్ట్రాలు/యూటీలు మరియు 500 ఆకాంక్షాత్మక బ్లాక్‌ల సీనియర్ అధికారులు కూడా వాస్తవంగా చేరతారు.

వర్క్‌షాప్ యొక్క విస్తృత లక్ష్యం భారతదేశంలో ాఆఉల అమలును ముందుకు తీసుకెళ్లడం, ఉ20 ఔఆఒఆతో సమలేఖనం చేయబడింది మరియు ఈ క్లిష్టమైన అభివృద్ధి లక్ష్యాల ప్రపంచ పురోగతికి భారతదేశం యొక్క నిబద్ధత యొక్క దేశీయ యాజమాన్యాన్ని ప్రోత్సహించడం.

ఈ వర్క్‌షాప్ నవంబర్ 1, 2023 నుండి నవంబర్ 9, 2023 వరకు నిర్వహించబడుతున్న ఫీడర్ థీమాటిక్ వర్క్‌షాప్‌లలో భాగం. థీమ్‌లలో జి20 నుండి ఉ21 వరకు డేటా, డెవలప్‌మెంట్, టూరిజం, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్, ట్రేడ్, ఇండియన్ డెవలప్‌మెంట్ మోడల్, ఉమెన్ లీడ్ అభివృద్ధి, సంస్కరించడం బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకులు ఉక్లైమేట్ ఫైనాన్స్ మరియు ఉతీవ

నేటి భారతదేశ అభివృద్ధి యొక్క వేగం మరియు స్థాయి దాని విజయానికి సంకేతం-ప్రధాని

న్యూఢిల్లీ, నవంబర్ 6:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు హిందూస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్ 2023 లో ప్రసంగించారు.సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, హిందుస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్ 2023కి తన్ను ఆహ్వానించినందుకు హెచ్‌టి గ్రూప్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ లీడర్‌షిప్ సమ్మిట్ ఇతివృత్తాలతో భారతదేశం ముందుకు సాగుతుందనే సందేశాన్ని హెచ్‌టి గ్రూప్ ఎల్లప్పుడూ ఎలా ప్రసారం చేస్తుందో శ్రీ మోదీ హైలైట్ చేశారు. 2014లో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ఈ సమ్మిట్‌లోని 'రీషేపింగ్ ఇండియా' ఇతివృత్తాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. స్మారక మార్పులు మూలన ఉన్నాయని, భారతదేశం పునర్నిర్మించబడుతుందని ఈ బృందం వెనుకబడిందని ఆయన అన్నారు. 2019లో ఇంతకంటే ఎక్కువ మెజారిటీతో గెలిచి ప్రస్తుత ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చినప్పుడు 'మంచి రేపటి కోసం సంభాషణలు' అనే థీమ్‌ను ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు 2023లో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, సమ్మిట్ యొక్క థీమ్, 'బ్రేకింగ్ అడ్డంకులను' మరియు ప్రస్తుత ప్రభుత్వం అన్ని రికార్డులను బద్దలు కొట్టి, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధిస్తుందని అంతర్లీనంగా ఉంచబడిన సందేశాన్ని శ్రీ మోదీ హైలైట్ చేశారు. "2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలు అడ్డంకులు దాటి ఉంటాయి" అని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు.

'రీషేపింగ్ ఇండియా' నుంచి 'బియాండ్ బారియర్స్' వరకు భారతదేశం యొక్క ప్రయాణం రాబోయే ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసిందని ప్రధాన మంత్రి అన్నారు. అభివృద్ధి చెందిన, గొప్ప మరియు ధనిక భారతదేశం ఈ పునాదిపైనే నిర్మించబడుతుందని, భారతదేశం చాలా కాలంగా ఎదుర్కొంటున్న బహుళ అడ్డంకులను గమనిస్తూ ఆయన అన్నారు. సుధీర్ఘ కాలం దాస్యం, దాడులు దేశాన్ని అనేక బందీలుగా బంధించాయని పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటూ, ఆ సమయంలో తలెత్తిన ఆటుపోట్లు, ప్రజల మధ్య ఉన్న అభిరుచి మరియు ఐక్యతా భావనతో పాటు ఇలాంటి అనేక అడ్డంకులను ఛేదించాయని శ్రీ మోదీ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఇదే జోరు కొనసాగుతుందని భావిస్తున్నామని చెప్పారు. "దురదృష్ట వశాత్తు, అది జరగలేదు, అతను చెప్పాడు. మన దేశం దాని సామర్థ్యానికి తగ్గట్టుగా ఎదగలేకపోయింది. అనేక సమస్యలలో మానసిక అవరోధం ఒకటని, స్వతంత్ర భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలలో కొన్ని వాస్తవమైనవని, మరికొన్ని గ్రహించి, మిగిలినవి అతిశయోక్తిగా ఉన్నాయని ఆయన సూచించారు.

2014 తర్వాత భారత్ ఈ అడ్డంకులను ఛేదించేందుకు నిరంతరం కృషి చేస్తోందని ప్రధాన మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో అడ్డంకులు దాటుకుని ఇప్పుడు అడ్డంకులు దాటి ముందుకు వెళ్తున్నాం. "ఈ రోజు, భారతదేశం ఇంతకు ముందు ఎవరూ దిగని చంద్రుని భాగానికి చేరుకుంది. ఈరోజు, భారత్ ప్రతి అడ్డంకిని ఛేదించి డిజిటల్ లావాదేవీలలో నంబర్ 1 అయింది. ఇది మొబైల్ తయారీలో అగ్రగామిగా ఉంది, స్టార్టప్‌లలో ప్రపంచంలోని టాప్ 3 దేశాలలో బలంగా నిలుస్తోంది మరియు నైపుణ్యం కలిగిన వ్యక్తుల సమూహాన్ని తయారు చేస్తోంది" అని ఆయన తెలియజేశారు. ఈ రోజు, ఉ20 సమ్మిట్ వంటి ప్రపంచ ఈవెంట్‌లలో భారతదేశం తన జెండాను ఎగురవేస్తోందని మరియు ప్రతి అడ్డంకిని ఛేదిస్తోందని ఆయన అన్నారు.

రచయిత మరియు రాజకీయ నాయకుడు అల్లామా ఇక్బాల్ గజల్ 'సితారోం కే ఆగే జహాన్ ఔర్ భీ హై' నుండి ఒక పంక్తిని పఠించిన ప్రధాన మంత్రి, భారతదేశం ఇంకా ఆగబోదని అన్నారు.

మనస్తత్వం మరియు మనస్తత్వమే దేశం యొక్క అతి పెద్ద అవరోధాలని, ఇది గత ప్రభుత్వాల సాధారణ విధానంపై విమర్శలు మరియు ఎగతాళికి దారితీసిందని ప్రధాన మంత్రి సూచించారు. సమయపాలన, అవినీతి మరియు తక్కువ ప్రభుత్వ ప్రయత్నాలను హైలైట్ చేస్తూ, కొన్ని సంఘటనలు మానసిక అడ్డంకులను ఛేదించడానికి మొత్తం దేశానికి స్ఫూర్తినిస్తాయని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. మహాత్మాగాంధీ ప్రారంభించిన దండియాత్ర దేశానికి స్ఫూర్తినిచ్చి, భారత స్వాతంత్ర్య పోరాట జ్వాల రగిలించిన తీరును ఆయన ప్రస్తావించారు. చంద్రయాన్ 3 విజయం ప్రతి పౌరునిలో గర్వం మరియు ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని మరియు ప్రతి రంగంలో ముందుకు సాగడానికి వారిని ప్రేరేపించిందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. ''ఈ రోజు, ప్రతి భారతీయుడు ఆత్మవిశ్వాసంతో నిండి ఉన్నాడు'' అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. పరిశుభ్రత, మరుగుదొడ్లు మరియు పారిశుధ్య పరిశుభ్రత వంటి సమస్యలను ఎర్రకోట నుండి స్వయంగా ప్రధాని తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో లేవనెత్తారని, ఇది ఆలోచనా విధానంలో మార్పుకు దారితీసిందని ఆయన గుర్తు చేసుకున్నారు. "పరిశుభ్రత అనేది ఇప్పుడు ప్రజా ఉద్యమంగా మారింది" అని శ్రీ మోదీ తెలిపారు. గత పదేళ్లలో ఖాదీ విక్రయాలు మూడు రెట్లు పెరిగాయని ఆయన పేర్కొనారు.జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు పేదల మానసిక అవరోధాలను తొలగించి, వారి ఆత్మగౌరవాన్ని పునరుజ్జీవింపజేసేందుకు ఒక మాధ్యమంగా మారాయని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. బ్యాంకు ఖాతాలు ధనికుల కోసమే పరిగణింపబడుతున్న ప్రతికూల మనస్తత్వాన్ని ఎత్తిచూపిన ఆయన, జన్ ధన్ యోజన పేదల ఇంటి వద్దకే బ్యాంకులను ఎలా అందుబాటులోకి తెచ్చిందో తెలియజేశారు. రూపే కార్డుల విస్తృత వినియోగం పేదలకు సాధికారతకు మూలంగా మారడాన్ని కూడా ఆయన స్పృశించారు. "ఏసీ గదుల్లో కూర్చుని అంకెలు, కథనంతో నడిచే వారు పేదల మానసిక సాధికారతను ఎప్పటికీ అర్థం చేసుకోలేరు" అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. భారతదేశ సరిహద్దుల వెలుపల మనస్తత్వ మార్పుపై వెలుగునిస్తూ, తీవ్రవాద చర్యల సమయంలో తనను తాను రక్షించుకోవడానికి భారతదేశం పెరుగుతున్న సామర్థ్యాన్ని, వాతావరణ చర్యలకు నాయకత్వం వహించి, గడువుకు ముందే ఆశించిన ఫలితాలను సాధించడాన్ని శ్రీ మోదీ ప్రస్తావించారు. క్రీడా రంగంలో భారతదేశం యొక్క అద్భుతమైన ప్రదర్శనలను కూడా ప్రధాన మంత్రి హైలైట్ చేశారు మరియు ఈ విజయానికి మైండ్‌సెట్‌లో వచ్చిన మార్పుకు ఘనత ఇచ్చారు.

''భారతదేశంలో సామర్థ్యాలు మరియు వనరులకు ఎటువంటి కొరత లేదు" అని ప్రధాన మంత్రి అన్నారు. పేదరికం యొక్క నిజమైన అడ్డంకిని ఎత్తిచూపిన ప్రధాని మోదీ, నినాదాలతో పోరాడలేమని, పరిష్కారాలు, విధానాలు మరియు ఉద్దేశాలతో పోరాడాలని అన్నారు. పేదలు సామాజికంగా, ఆర్థికంగా పురోగమించకుండా గత ప్రభుత్వాల ఆలోచనలు చేయడం శోచనీయమన్నారు. ప్రాథమిక సౌకర్యాల రూపంలో పేదలు పేదరికాన్ని అధిగమించగలరని నొక్కిచెప్పిన ప్రధాన మంత్రి, పేదలకు సాధికారత కల్పించడం కేంద్ర ప్రభుత్వం యొక్క అతిపెద్ద ప్రాధాన్యత అని అన్నారు. "ప్రభుత్వం జీవితాలను మార్చడమే కాకుండా పేదరికాన్ని అధిగమించడంలో పేదలకు సహాయం చేసింది'' అని ఆయన అన్నారు మరియు గత 5 సంవత్సరాలలో 13 కోట్ల మందికి పైగా ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని ఆయన తెలియజేశారు. 13 కోట్ల మంది ప్రజలు పేదరికం అనే అడ్డంకిని విజయవంతంగా ఛేదించి దేశంలోని నయా మధ్యతరగతి వర్గాల్లో భాగమయ్యారని అన్నారు.

ఆశ్రిత పక్షపాతం యొక్క అవరోధం గురించి మాట్లాడుతూ, క్రీడలు, సైన్స్, రాజకీయాలు లేదా పద్మ అవార్డులు అయినా సామాన్యులకు చెప్పాల్సిన అవసరం లేదని, నిర్దిష్ట వర్గాలకు చెందిన వారైతేనే విజయం సాధించవచ్చని శ్రీ మోదీ సూచించారు. ఈ రోజు సాధారణ పౌరులు సాధికారత మరియు ప్రోత్సాహాన్ని పొందుతున్నారని ఆయన హైలైట్ చేశారు మరియు ప్రభుత్వ విధానంలో పరివర్తనకు ఘనత వహించారు. "నిన్న పాడని వీరులు నేడు దేశ వీరులు", అన్నారాయన.

దేశంలో ఆధునిక మౌలిక సదుపాయాల అడ్డంకిని భారతదేశం పరిష్కరిస్తుందని దృష్టిని ఆకర్షించిన ప్రధాని, ప్రపంచంలోనే అతిపెద్ద మౌలిక సదుపాయాల కల్పనను హైలైట్ చేశారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి పరంగా భారతదేశం యొక్క వేగం మరియు స్థాయిని హైలైట్ చేయడానికి, 2013-14లో 12 కి.మీల నుండి 2022-23లో 30 కి.మీలకు పెరిగిన హైవే నిర్మాణాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు, 2014లో 5 నగరాల నుండి 2023లో 20 నగరాలకు మెట్రో కనెక్టివిటీని విస్తరించారు. 2014లో 70 ఉన్న విమానాశ్రయాల సంఖ్య నేడు దాదాపు 150కి, 2014లో 380 వైద్య కళాశాలలు నేడు 700కి పైగా, 2023లో గ్రామ పంచాయతీలను కలుపుతూ ఆప్టికల్ ఫైబర్‌ను 350 కి.మీ నుంచి 6 లక్షల కి.మీలకు విస్తరించడం, 4 లక్షల కి.మీ రోడ్ల నిర్మాణం తద్వారా 2014లో 55 శాతం ఉన్న ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన కింద 99 శాతం గ్రామాలను కలుపుతోంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కేవలం 20,000 కి.మీ రైల్వే లైన్లు మాత్రమే విద్యుదీకరించబడ్డాయి, అయితే గత 10 సంవత్సరాలలో దాదాపు 40,000 కి.మీ రైల్వే లైన్లు విద్యుదీకరించబడ్డాయి. . "ఇది నేటి భారతదేశ అభివృద్ధి యొక్క వేగం మరియు స్థాయి. ఇది భారతదేశ విజయానికి సంకేతం" అన్నారాయన.

గత కొన్నేళ్లుగా భారతదేశం అనేక అవరోధాల నుండి బయటపడిందని ఆయన అన్నారు. మన విధాన నిర్ణేతలు మరియు రాజకీయ నిపుణులు మంచి ఆర్థిక వ్యవస్థ మంచి రాజకీయాలు కాదనే అభిప్రాయాన్ని కలిగి ఉన్నారు. చాలా ప్రభుత్వాలు కూడా దీనిని నిజమని అంగీకరించాయి, దీని కారణంగా మన దేశం రెండు రంగాలలో రాజకీయ మరియు ఆర్థిక సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. కానీ, మేము మంచి ఆర్థిక శాస్త్రాన్ని మరియు మంచి రాజకీయాలను కలిసి తెచ్చాము. భారతదేశ ఆర్థిక విధానాలు దేశంలో పురోగతికి కొత్త మార్గాలను తెరిచాయి. బ్యాంకింగ్ సంక్షోభం, జిఎస్‌టి అమలు మరియు కోవిడ్ మహమ్మారి పరిష్కారానికి పరిష్కారాలు అవసరమైన సమయాల్లో ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించే విధానాలను ఎంచుకున్నట్లు ఆయన చెప్పారు.ప్రధాన మంత్రి ఇటీవల ఆమోదించిన నారీ శక్తి వందన్ అధినియమ్ అవరోధానికి మరొక ఉదాహరణగా పేర్కొన్నారు. దశాబ్దాల తరబడి ఉరివేసుకుని, ఎప్పటికీ ఆమోదం పొందలేమన్నట్లుగా ఉన్న బిల్లు ఇప్పుడు వాస్తవరూపం దాల్చిందని అన్నారు.

వైరాకు సరైన ఎమ్మెల్యే..మన శ్రీమన్నారాయణే..

–అభ్యర్థిఎవరనేది తెలీయకనరాలు తెగే ఉత్కంఠ రేపుతున్న వైరానియోజకవర్గం

–వర్గాలకు అతీతంగా ఆంగోతు శ్రీమన్నారాయణ(శివాజీ)అయితేనే గెలుపు సునాయాసం అని భావిస్తున్న అధిష్టానం

–ఆంగోతు శ్రీమన్నారాయణ అయితే బీఆర్ఎస్ కు ఓటమితప్పదని మెజారిటీ ప్రజలఅభిప్రాయనీ

–హస్తంగుర్తుకొసం ఎదురుచూస్తున్న వైరా నియోజకవర్గ ప్రజానీకం

–అదిష్టానంతో ఉన్న పరిచయాలతో ఆంగోతు శ్రీమన్నారాయణ పావులు కదుపుతున్నట్లు సమాచారం

–ఖచ్చితంగాఅతనికే టికెట్ వచ్చే అవకాశం ఉందనితెలుస్తోంది

ఖమ్మం, నవంబర్ 6(నేటినిజం ప్రతినిధి): వైరా కాంగ్రెస్ అభ్యర్థిగా ఆంగోతు శ్రీమన్నారాయణ(శివాజీ)నే అధిష్టానం ఎన్నుకోనుందని నియోజకవర్గం మొత్తం ఆసక్తి లేపుతున్న చర్చ జరుగుతోంది. వర్గాలకు అతీతంగా వున్న ఆంగోతు శ్రీమన్నారాయణ (శివాజీ) అతనైతేనే గెలుపు సునాయాసం అంటున్న వైరా నియోజకవర్గ మెజారిటీ ప్రజానీకం. 2009 లో నియోజక వర్గం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు పార్టీ కోసం, పార్టీతోనే విశ్వాసంగా ఉన్న ఖమ్మం జిల్లా స్థానికుడు ఆంగోతు శ్రీమన్నారాయణ అయితేనే గెలుపు సునాయాసం అంటున్న వైరా నియోజకవర్గ ప్రజానీకం. మంగళవారం మధ్యాహ్నం తరువాత ఎప్పుడైనా 3వ లిస్ట్ వెలువడే అవకాశం ఆంగోతు శ్రీమన్నారాయణ (శివాజీ) పేరు కోసం కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు ఉత్కనీఠతతో ఎదురుచూపులు చూస్తున్నారు అనడంలో అతిశయోక్తి లేక పోలేదు. రాష్ట్రంలో బిఆర్ఎస్ గ్రాఫ్ పడిపోయి స్పీడ్ గా కాంగ్రెస్ గాలి వీస్తోంది. ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయఢంకా మోగుతున్నదని కాంగ్రెస్ శ్రేణుల్లో రాష్ట్ర వ్యాప్తంగా నూతన ఉత్సాహం నెలకొంది ఈ నేపథ్యంలో వైరా సీటు మాత్రం ఉత్కంఠం రేపి అభిమానుల్లో టెన్షన్ పుట్టిస్తుంది. ఏది ఏమైనప్పటికి రెండురోజులు లేటైనా శ్రీమన్నారాయణ (శివాజీ)కే వైరా సీటు దక్కడం ఖాయమని ప్రగాఢంగా నమ్ముకొని పూజలు కూడా చేస్తున్నారు. ఆయన అంటే ఎంత అభిమానమో అర్థం చేసుకోవచ్చు.

యాదవుల సమస్యల పరిష్కారం కావాలంటే శ్రీనివాసరెడ్డిని గెలిపించండి

– డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం, నవంబర్ 6(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి గ్రామంలో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపు కొరకు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఈనెల 8న కూసుమంచిలో జరిగే పాలేరు నియోజకవర్గం స్థాయి యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ... అధికార అహంకారానికి, ధర్మం మానవత్వానికి జరుగుతున్న ఈ యుద్ధంలో చివరికి మంచి మనసున్న వ్యక్తి మానవత్వం ఉన్న వ్యక్తిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిదే విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈనాడు అధికార పార్టీ పెట్టిన ప్రతి పథకము కాంగ్రెస్ పార్టీ పెట్టిన పథకం నుంచి కాపీ కొట్టిందే అని, ఆ పథకాన్ని అమలు చేయకపోతే ఎక్కడ ప్రజలు తిరుగుబాటు చేస్తారోనని భయం వాటిని అమలు చేస్తున్నామంటూ నాన్చుకుంటూ చివరికి నిర్వీర్యం చేశారు. మళ్లీ ఎస్సీ,ఎస్టీ, బీసీ

మైనారిటీల సంక్షేమ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవా ల్సిన బాధ్యత మనందరిపై ఉందని మల్లిబాబు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మెండ వెంకటేష్, దూబన రాము, బట్టు మహేష్, మారుతి నరేష్, బొల్లం ఉపేందర్, గోళ్ళ వీరభద్రం, బొల్లినేని నాగయ్య, పి. రాంబాబు, చప్పిడి తిరుపతిరావు, రేఖం లింగయ్య, గోనె రవి, వట్టె ఉపేందర్, గోళ్ళ వీరభద్రం, బొల్ల

కెసిఆర్ కాళ్ల కింద పీఠం కదులుతున్నా గమనించడం లేదు- ఈటల

హైదరాబాద్, నవంబర్ 6:కాంగ్రెస్ పార్టీ ఆరోపించినట్లుగా బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అయితే గజ్వేల్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ పై తాను ఎందుకు పోటీ చేస్తానని హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఈటల రాజేందర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ? కేసీఆర్ పాలనలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే బీసీ బంధు దక్కిందన్నారు. కేసీఆర్ పాలనలో దళితులు, బీసీలు, రైతులతో పాటు ఎవరూ సంతోషంగా లేరని విమర్శించారు. అసైన్డ్, ప్రభుత్వ భూములను అమ్ముకుంటున్నారన్నారు. ప్రభుత్వమే స్వయంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందన్నారు.

మరోపక్క, లక్షల కోట్ల రూపాయల అప్పులు చేస్తున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. బీఆర్ఎస్‌ను గద్దె దించడమే బీజేపీ లక్ష్యమన్నారు. తెలంగాణలో అభివృద్ధి జరగాలంటే బీజేపీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకు రావాలన్నారు. ప్రతిపక్ష పాత్ర పోషించాలని గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపిస్తే వారు బీఆర్ఎస్‌లో చేరారన్నారు.

కాళ్ళ కింద భూమి కదులుతోన్న విషయాన్ని కేసీఆర్ గ్రహించటం లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం కేసీఆర్ తనకు తాను ఎక్కువగా ఊహించుకుంటారన్నారు. వాస్తవాలు, నిజాలను తెలుసుకోవటానికి కేసీఆర్ ఇష్టపడరని కీలక వ్యాఖ్యలు చేశారు. కాళ్ళ కింద భూమి కదులుతోన్న విషయాన్ని కేసీఆర్ గ్రహించటం లేదన్నారు.

వాస్తవాలు చెప్తే కేసీఆర్ దబాయింపుతో వ్యవహరిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్ళు, నియామకాల విషయంలో కేసీఆర్ సంపూర్ణంగా విఫలమైందన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి మాదిరి కేసీఆర్ వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

హైదరాబాద్ చుట్టుపక్కల 5,800 ఎకరాల భూమిని అభివృద్ధి పేరిట అతి చౌక ధరలకు కేసీఆర్ కుటుంబం తీసుకుందన్నారు. ఒక్క గజ్వేల్ లోనే 30వేల మంది కేసీఆర్ బాధితులున్నారని తెలిపారు. కేసీఆర్ అడుగులకు మడుగులు వత్తే వారికే బీసీబంధు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హంగ్ వస్తే.. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయన్నారు. గతంలో కలసి పనిచేసిన చరిత్ర కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఉన్నాయన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటైతే నేను గజ్వేల్ లో ఎందుకు పోటీ చేస్తాను? అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ గతంలో ఎప్పుడూ కలసి పోటీ చేయలేదన్నారు. బీజేపీపై విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ను నిలువరించే సత్తా బీజేపీకి మాత్రమే ఉందన్నారు.

బట్టలు ఉతకడానికి చెరువుకు వెళ్లిన తల్లీకూతుళ్లు మృతి

నాగర్ కర్నూల్ నవంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : బట్టలు ఉతకడానికి చెరువుకు వెళ్లిన తల్లీకూతుళ్లు మృతి చెందారు. ఈ ఘటన నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని నాగనోలు గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నాగనోలు గ్రామానికి చెందిన నారమ్మ(55), ఆమె కూతురు సైదమ్మ(37) శనివారం బట్టలు ఉతకడానికి సమీపంలోని చెరువులోకి వెళ్ళగా ప్రమాదవశాత్తు చెరువులో పడ్డారు. గమనించిన స్థానికులు కాపాడే ప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది. ఆదివారం వారి మృతదేహాలను వెలికి తీశారు. సైదమ్మ భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

బీసీలను దగా చేసిన బిఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించాలి

- తెలంగాణ రాష్ట్ర తొలగించబడిన 26 కులాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ

హైదరాబాద్ నవంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ రాష్ట్రంలోని బీసీ ల హక్కులను కాలరాసి దగా చేసిన దగుల్బాజీ పార్టీ బిఆర్ఎస్ ను చిత్తుగా ఓడించాలని తెలంగాణ రాష్ట్ర తొలగించబడిన 26 కులాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. అన్ని రకాలుగా తెలంగాణ ప్రజానీకాన్నిమోసం చేసిన సీఎం కెసిఆర్, బిఆర్ఎస్ ను ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని అయన కోరారు. హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర తొలగించబడిన 26 కులాల పోరాట సమితి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సమితి నేతలతో కలసి ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ సీఎం కెసిఆర్ తన కొడుకు, కూతురు, అల్లుళ్లను బతికించడానికి దుర్మార్గమైన అవినీతి పాలనా కొనసాగిస్తూ 50 శాతం జనాభా ఉన్న బీసీలను రాజకీయంగా, విద్య, ఉపాధి, ఉద్యోగ, సామాజికపరంగా అణిచివేశాడని ఆగ్రహం వ్యక్తం చేసారు. నిజాం పాలనా నుండి కొన్ని దశాబ్దాలుగా తెలంగాణాలో కొన్ని ఆంధ్ర ప్రాంతానికి చెందిన అణుగారిన బీసీ కులాలు తమ జీవనం కొనసాగిస్తున్నాయని, ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత తరతరాలుగా తెలంగాణాలో నివసిస్తున్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన అత్యంత వెనుకబడిన 26 బీసీ కులాలను సీఎం కెసిఆర్ వివక్షాపూరితంగా తెలంగాణ బీసీ కుల జాబితా నుండి తొలగించి అన్యాయం చేసాడని అయన ఆరోపించారు. తొలగించిన 26 బీసీ కులాల ప్రజలు గత 10 సంవత్సరాల నుండి విద్య, ఉపాధి, ఉద్యోగ పరంగా తీవ్రంగా నష్ట పోయారని అయన తెలిపారు. బడుగు బలహీనవర్గాలైన బీసీ లను ఓసీలుగా మర్చి వారి రాజకీయ, సామాజిక, ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీసే ప్రయత్నం కెసిఆర్ ప్రభుత్వం చేస్తుందని అయన దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో తొలగించిన 26 బీసీ కులాల గణనీయమైన మరియు కేంద్రీకృత జనాభా ఉందని, 33 జిల్లాలలో గెలుపు ఓటమిలు ప్రభావితం చేసే సత్తా తొలగించిన 26 బీసీ కులాలకు ఉందని తెలిపారు. బీసీ జాబితా నుండి 26 బీసీ కులాలను తొలగించి వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన బిఆర్ఎస్ ను ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించి తీరుతామని పేర్కొన్నారు. బీసీల జాబితా నుండి తొలగించిన 26 కులాలను రాజకీయ పార్టీలు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి చేర్చుతామని హామీ ఇచ్చి తమ మానిఫెస్టోలో చేర్చితే ఆ పార్టీలకు ఓటు వేసి గెలిపిస్తామన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ జాబితా నుండి తొలగించిన 26 కులాలను తిరిగి జాబితాలో చేర్చుతామని ఇప్పటికే పలుమార్లు పలువురు కాంగ్రెస్ నేతలు ప్రకటించారని, అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ వెంటనే తొలగించిన 26 కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చి, బీసీ డిక్లరేషన్ ని అమలు చేయాలనీ అయన విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో 50 శాతం ఉన్న బీసీలను ముఖ్యమంత్రి కెసిఆర్ తన మాయమాటలు, మోసపూరిత హామీలతో ప్రసన్నం చేసుకునేందుకు కుట్రలు పన్నుతూ మూడవసారి అధికార పీఠం ఎక్కేందుకు ప్రయత్నిస్తున్నాడని, ఈ సారి మళ్ళి బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే బీసీ ల హక్కులు ఘర్తిగా కాలరాయబడుతాయని రాష్ట్రంలోని బీసీలందరు గమనించాలని అన్నారు. గత పది సంవత్సరాలలో దుర్మార్గపు పాలనా కొనసాగించి, బీసీల సంక్షేమాన్ని విస్మరించి, తీవ్ర అన్యాయానికి గురి చేసిన బిఆర్ఎస్ ను ,రాష్ట్రంలోని బీసీ లంతా ఒక్కటై అసెంబ్లీ ఎన్నికల్లో అంతమొందించాలని ,జనాభా లెక్కల్లో కులగణన చేయడానని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ని ప్రతి నియోజక వర్గం లో గెలిపిస్తామని ఆళ్ల రామకృష్ణ కాంగ్రేసు పార్టీ కి హామీఇచ్చారు

మైనంపల్లి అరాచకాలను అడ్డుకుంటాం.. పద్మాదేవేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

మెదక్, నవంబర్ 6:మెదక్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతున్నది. మహిళలు, రైతులు, ఉద్యోగులు, యువకులు, అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డితో కలిసి నడిచేందుకు నడుంబిగిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పద్మాదేవేందర్ రెడ్డికి మద్దతు తెలుపుతూ పార్టీలో చేరుతున్నారు. సోమవారం హవేళి ఘనపూర్ మండల పరిధిలోని నాగపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు మెదక్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేత మైనంపల్లి అరాచకాలు చూడలేక మేము పార్టీ మారుతున్నట్టు పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గం అభివృద్ధి పద్మాదేవేందర్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని నమ్మి పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ నెల30న జరిగే ఎన్నికల్లో పద్మాదేవేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబిసి మహిళలకు రిజర్వేషన్ కల్పించాలి

- ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్ రావు

విజయవాడ నవంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); 33 శతం మహిళా రిజర్వేషన్ బిల్లులో ఒబిసి మహిళలకు రిజర్వేషన్ కల్పించాలి అలా కల్పించి నప్పుడే ఒబిసి వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్ రావు అన్నారు. అలాకాని పక్షంలో అగ్రకుల మహిళా రాజకీయ న్యాయకత్వం కోసమే కానీ అన్నీ వర్గాల మహిళల న్యాయకత్వం కోసం కాదన్నారు. సోమవారం విజయవాడ ధర్నా చౌక్ లో పెద్ద ఎత్తున మహిళలు దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేసన శంకర్ రావు ముఖ్య అతిథి గా విచ్చేసి ప్రసంగించారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా సబ్ కలెక్టర్ సంపత్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షురాలు వావిలాల సరళ దేవి గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు గారు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనకారావు గారు, మేక వెంకటేశ్వర్లు గారు , స్వాతి గారు, హనుమంతు గారు, ద్వారక శ్రీనివాస్ గారు దగ్గర నాయకులు పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లాలో దొంగ ఓట్లు తొలగించండి.. కేంద్ర ఎన్నికల సంఘానికి తుమ్మల ఫిర్యాదు

న్యూఢిల్లీ, నవంబర్ 6:ఖమ్మం జిల్లాలోని 5 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 35 వేల దొంగ ఓట్లు నమోదయ్యాయని ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. ఆ ఓట్లు తొలగించే వరకు ఎన్నికలు నిలిపివేయాలని కోరుతూ ఆయన కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌తో ఖమ్మం జిల్లా కలెక్టర్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్లు కుమ్మక్కై దొంగ ఓట్లు నమోదు చేశారని తన ఫిర్యాదులో ఆరోపించారు.

ఈ ఇద్దరు అధికారులను బదిలీ చేయాలని కూడా తుమ్మల డిమాండ్ చేశారు. ఇంటి నెంబర్లు లేకుండా ఓట్ల నమోదు జరిగిందని ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గాలవారిగా ఒక జాబితాను తన ఫిర్యాదు లేఖకు జతచేసిన తుమ్మల, వాటిని దొంగ ఓట్లుగా పేర్కొన్నారు.

ఈ అంశంపై జిల్లా కలెక్టర్‌తో పాటు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, ఇతర ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినా సరే పట్టించుకోలేదని తెలిపారు. ఈ ఫిర్యాదు కాపీలను కూడా తుమ్మల తన లేఖకు జతపరిచారు. ఓటర్ల జాబితా తుది ప్రకటన వెలువడనున్న నేపథ్యంలో దొంగ ఓట్లపై దృష్టి సారించాలని ఆయన ఈసీకి విజ్ఞప్తి చేశారు. దొంగ ఓట్లను తొలగించిన తర్వాతనే జాబితాను విడుదల చేయాలని కోరారు.ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో హాస్టల్ భవనాల్లో విద్యార్థుల పేర్లతో దొంగ ఓట్లు నమోదయ్యాయని ఆరోపిస్తూ హక్కుల కార్యకర్త కే. వెంకన్న కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. మొత్తం 9,856 పేజీలలతో కూడిన ఓటర్ల జాబితాను పరిశీలించి, అందులో 458 పేజీల నివేదికను ఆయన రూపొందించారు. మొత్తం 5,376 దొంగ ఓట్ల ఉన్నాయని పేర్కొంటూ ఆయన సోమవారం ఢిల్లీలో ఈసీకి ఫిర్యాదు చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు.మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు చెందిన 11 భవనాల్లో 1,873 ఓట్లు నమోదయ్యాయని, ఒకే ఇంటి నెంబర్ ని మూడు, నాలుగు పోలింగ్ బూత్‌లో వేరు వేరుగా నమోదు చేశారని ఆరోపించారు. ఆ ఒక్క ఇంటి నెంబర్ లోనే మూడు, నాలుగు హాస్టల్స్ ఉన్నట్లుగా చూపుతూ విద్యార్థుల పేరిట ఓట్లు నమోదు చేశారని వెల్లడించారు. ఒకే బిల్డింగ్ లో బాయ్స్, గర్ల్స్, డెంటల్, నర్సింగ్ పీజీ హాస్టళ్లను సృష్టించారని తెలిపారు.

తెలంగాణలో గిరిజన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శం

- బీఆర్ఎస్ పార్టీకే సంపూర్ణ మద్దతు
- బీఆర్ఎస్ విజయం కోసం తండాల్లో ప్రచారం
- బాదావత్ లక్ష్మణ్ నాయక్

ఖమ్మం, నవంబర్ 6(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులకు అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శమని, గిరిజనుల అభివృద్ధికై పాటుపడుతున్న ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి గిరిజన విద్యార్థి సంఘాలు, యావత్ గిరిజనలోకం సంపూర్ణ మద్దతు ఇస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు, ఆల్ ఇండియా బంజారా స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాదావత్ లక్ష్మణ్ నాయక్ తెలిపారు.

ఆల్ ఇండియా బంజారా స్టూడెంట్ ఆర్గనైజేషన్ జాతీయ కమిటీ, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కూసుమంచి మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 'మా తండాలో మా రాజ్యం' అనే నినాదంతో 2456 తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడం, గిరిజన రిజర్వేషన్ 6 శాతం నుంచి 10 శాతం పెంచి లంబాడి గిరిజనుల్లో వెలుగును నింపిన మహోన్నతమైన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. వందల సంవత్సరాలుగా సాగు చేసుకుని బ్రతుకుతున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చి ఆదుకున్నారు. ఇటువంటి గిరిజన ప్రేమికుడైన కెసిఆర్ కి మన యావత్ గిరిజన జాతి సంపూర్ణ మద్దతు తెలిపి మరోసారి తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకై మన తోడ్పాటును అందించాలని లక్ష్మణ్ నాయక్ పిలుపునిచ్చారు.

రాష్ట్ర మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కరాటే రాజు నాయక్ అధ్వర్యంలో పాలేరు నియోజకవర్గంలో తండ తండాలు తిరిగి ప్రచారం చేసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అల్ ఇండియా బంజారా స్టూడెంట్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి కొర్ర శివనాయక్,రాష్ట్ర కార్యదర్శి వినోద్ నాయక్, ఉపాధ్యక్షుడు మోహన్ నాయక్, శ్రీను నాయక్, సతీష్, సాయి శివ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల అధ్వర్యంలో జిల్లా కోర్టులో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల ప్రచారం

ఖమ్మం, నవంబర్ 6(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ స్టీరింగ్ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కె.వి. కృష్ణ రావు నాయకత్వంలో తెలంగాణలో సామాజిక న్యాయం కోసం ఖమ్మం అభివృద్ధి ప్రదాత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ... సోమవారం నాడు ఖమ్మం జిల్లా కోర్టులో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల ప్రచార కరపత్రాన్ని పంచుతు వాటి గురించి అందరికీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు లాయర్లు లక్ష్మినారాయణ, చార్లెస్, వెంకటేశ్వర్లు, ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ బచ్చాల పద్మాచారి, ఉద్యమకారులు షేక్ మస్తాన్, బట్టు రాజేందర్, దాసరి శ్రీనివాస్, సాయి, ప్రణయ్, కామ ప్రభాకర్, ఐ. నరసింహారావు తదితరులున్నారు.

విజయభాయి తండ్రికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

ఖమ్మం, నవంబర్ 6(నేటినిజం ప్రతినిధి): కొత్తగూడెం, వైరా నియోజకవర్గ ఇంఛార్జి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బాణోత్ విజయభాయి తండ్రి గుగులోత్ ధర్మ గుండె పోటుతో మృతి చెందాడు. వారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ ఈ సంధర్భంగా మాట్లాడుతూ... ధర్మా కమ్యూనిస్ట్ యోధుడని తను నమ్మిన సిద్ధాంతాల కోసం పేద ప్రజలకు సేవ చేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజా నాయకుడిగా క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేశారని ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీను, పునాటి బాబు, నరేంద్ర నాయుడు, కొనకంచి మోషే, కావూరి శ్రీను, చిన్న బాబు, నరసింహారావు, మరికంటి ఎల్లయ్య, రంజిత్, అర్జున్, తదితరులున్నారు.

2వ ప్రపంచ స్థానిక ఉత్పత్తి ఫోరమ్‌లో పాల్గొనేందుకు కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల శాఖ సహాయ మంత్రి శ్రీ భగవంత్ ఖుబా

న్యూఢిల్లీ, నవంబర్ 6:నవంబర్ 6 నుండి 8, 2023 వరకు నెదర్లాండ్స్‌లోని హేగ్‌లో నిర్వహించబడుతున్న 2వ ప్రపంచ స్థానిక ఉత్పత్తి వేదిక లో పాల్గొనేందుకు కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల శాఖ సహాయ మంత్రి శ్రీ భగవంత్ ఖుబా నేతృత్వంలోని భారత బృందం ఈరోజు బయలుదేరింది.

అతని పర్యటన సందర్భంగా, వైద్య ఉత్పత్తుల నియంత్రణ రంగంలో సహకారంపై భారతదేశం మరియు నెదర్లాండ్స్ మధ్య ఒక మెమోరాండం ఆఫ్ ఇంటెంట్ సంతకం చేసే అవకాశం ఉంది. యూరోపియన్ మెడిసిన్స్ ఏజెన్సీని కూడా మంత్రి సందర్శిస్తారు. అతను శ్రీగంధ హోలండ్ కన్నడ బలగా యొక్క కన్నడ రాజ్యోత్సవ 2023 వేడుకలలో పాల్గొనడానికి ఐండ్‌హోవెన్‌ను కూడా సందర్శిస్తారు.

ప్రపంచ స్థానిక ఉత్పత్తి వేదిక అనేది మందులు మరియు ఇతర ఆరోగ్య సాంకేతికతలకు ప్రాప్యతను పెంచే లక్ష్యంతో చిఊఖా చొరవతో రూపొందించబడిన వేదిక. ఈ ఫోరమ్ సభ్య దేశాలు మరియు గ్లోబల్ కమ్యూనిటీకి నాణ్యమైన హామీ ఇవ్వబడిన ఆరోగ్య ఉత్పత్తులకు సమయానుకూలమైన మరియు సమానమైన ప్రాప్యతను మెరుగుపరచడానికి వ్యూహాలను రూపొందించడానికి, సామూహిక చర్యను ప్రోత్సహించడానికి మరియు స్థిరమైన స్థానిక ఉత్పత్తిపై భాగస్వామ్యాలను ప్రోత్సహించడానికి ఒక సాధారణ వేదికను అందిస్తుంది. చిఒఖఊ సెక్రటేరియట్‌లోని స్థానిక ఉత్పత్తి మరియు సహాయం (ఒఖం) రెండవ డబ్ల్యుఎల్‌పిఎఫ్ అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నందున, ఫార్మాస్యూటికల్స్ యొక్క ప్రపంచ సరఫరా గొలుసులలో స్థితిస్థాపకతను పెంచడానికి మరియు ఫార్మా రంగంలో ఈ ప్రదేశంలో భారతదేశం అందించిన ముఖ్యమైన సహకారాన్ని ప్రదర్శించడానికి ఇతర దేశాలతో పాటు బహుపాక్షిక సంస్థలతో సంభాషించడానికి ఈ సమావేశం భారతదేశానికి గొప్ప అవకాశం. స్థానిక ఉత్పత్తి మరియు సాంకేతికత బదిలీని ప్రోత్సహించడంలో కీలక సవాళ్లను చర్చించడానికి మరియు అడ్డంకులను పరిష్కరించడానికి అవకాశాలు మరియు యంత్రాంగాలను అన్వేషించడానికి మరియు నాణ్యత, సురక్షితమైన మరియు సమర్థవంతమైన ఆరోగ్య ఉత్పత్తులు మరియు సాంకేతికతలకు ప్రాప్యతను మెరుగుపరచడానికి స్థిరమైన స్థానిక ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రోత్సహించడానికి ప్రపంచ వేదిక.ఈ ఫోరమ్ చర్చలను సులభతరం చేయడం, ఉత్తమ అభ్యాసాలను పంచుకోవడం మరియు స్థానిక ఉత్పత్తి సామర్థ్యాలను బలోపేతం చేయడం మరియు ప్రపంచ ఆరోగ్య భద్రతను మెరుగుపరచడంలో దోహదపడే చర్య తీసుకోదగిన సిఫార్సులను రూపొందించడం కొనసాగిస్తుంది. 2వ చిఒఖఊలో సంబంధిత మంత్రులు మరియు సీనియర్ స్థాయి ప్రభుత్వ అధికారులు, నాయకులు మరియు అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు మరియు ఇతర అభివృద్ధి భాగస్వాములు, అంతర్జాతీయ మరియు ప్రాంతీయ ఆర్థిక సంస్థల నుండి సీనియర్ ప్రతినిధులు వంటి విభిన్న రంగాలకు చెందిన 800 మంది ఉన్నత స్థాయి భాగస్వాములు భౌతికంగా సమావేశమవుతారని భావిస్తున్నారు. ప్రైవేట్ రంగం, పౌర సంఘాలు మరియు విద్యాసంస్థల ప్రతినిధులు. అందువల్ల, ఫార్మాస్యూటికల్స్‌లో సరఫరా గొలుసుతో పాటు ప్రపంచ ప్రజారోగ్య సంరక్షణ ఫలితాలను సరసమైన మరియు నాణ్యమైన స్పృహతో అందించడంలో భారతదేశం గణనీయమైన సహకారం అందిస్తున్నందున ఈ ఈవెంట్‌లో పాల్గొనడం సంబంధితంగా ఉంటుంది.

ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ సీజన్ 3లో మోటార్స్- ఆర్య వారియర్స్ విజయం

- విజేతలు సినీ నటి మధుశాలిని బహుమతుల ప్రదానం

హైదరాబాద్, నవంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఉత్సాహపూరితమైన వేడుకలలో, తెలంగాణలో క్రీడలు , గోల్ఫ్‌పై తమ నిబద్ధతను శ్రీనిధి యూనివర్సిటీ, హైదరాబాద్ పునరుద్ఘాటించింది. తెలంగాణ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ మూడో ఎడిషన్ విజయవంతానికి టైటిల్ స్పాన్సర్ సహకారం కీలకం. పోటీలో 16 జట్లకు స్పాన్సర్ చేసిన అనేక కార్పొరేట్ సంస్థలతో సహా విజేతలు మరియు భాగస్వామ్యులను హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ సత్కరించింది. టిపిజిఎల్ సీజన్ అభిమానులకు పుష్కలంగా థ్రిల్స్ ఇచ్చింది మరియు ఫైనల్స్ సీజన్ 3 పోరు మరో సంచలనాత్మక అధ్యాయాన్ని అందించింది. ఐ మోటార్స్ - ఆర్య వారియర్స్ మరియు టీమ్ టీఆఫ్ తమ మార్గాన్ని సుగమం చేయడానికి ముందు ఫైనల్స్ వైర్‌లోకి వెళ్లాయి. టీఆఫ్‌ను ఓడించి టిపిజిఎల్ ౫ఖఊ సీజన్ 3 లీగ్‌ను వారియర్స్ టీమ్ గెలుచుకుంది.స్ట్రైకర్స్‌కు చెందిన రామ్ మందన మరియు వారియర్స్‌కు చెందిన వికాస్ రెడ్డితో జరిగిన ఓపెనింగ్ సింగిల్స్ పోటీ 18వ హోల్‌లో పాయింట్ సాధించడానికి ముందు వరకు వెళ్లింది. సతీష్ చీటీపై 4ఉ3తో బలమైన విజయంతో స్ట్రైకర్స్‌కు నరసింహరాజు ప్రతీకారం తీర్చుకున్నాడు. మిగిలిన రెండు మ్యాచ్‌లు అన్ని స్క్వేర్‌లతో ముగిశాయి, సింగిల్స్ తర్వాత రెండు జట్లు రెండు పాయింట్లతో సమంగా ఉన్నాయి. టిపిజిఎల్ 2023 ఎన్నో ఆశ్చర్యాలను అందించింది. మేము చాలా మంది కొత్త ఆటగాళ్లను కలిగి ఉన్నాము, వారు యువ మరియు అనుభవజ్ఞులైన ఆటగాళ్లు కావటంతో పాటుగా గొప్ప విజయాలు సాధించారు.టిపిజిఎల్ యొక్క 3వ ఎడిషన్‌లో 8 కొత్త జట్లు పాల్గొన్నాయి మరియు ప్లేఆఫ్‌లకు అర్హత సాధించడం ద్వారా అద్భుతాలను చేశారు.

బీఆర్ఎస్ అభ్యర్థి 'చెల్మెడ'ను గెలిపించండి

-వేములవాడను దత్తత తీసుకుంటా

- సెంటిమెంట్లు, అయింట్మెంట్లకు లొంగకండి

-కాంగ్రెస్‌ను గెలిపిస్తే తెలంగాణ ఆగం

- యువ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు

రాజన్న సిరిసిల్ల, నవంబర్6 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. సోమవారం వేములవాడ పట్టణంలో జరిగిన యువ ఆత్మీయ సమ్మేళనానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు కేవలం ఇద్దరి వ్యక్తుల మధ్యనో, లక్ష్మీ నరసింహా రావు కోసమో కాదని, ఉద్యమ నాయకుడు సీఎం కేసీఆర్ కొరకు జరుగుతున్న ఎన్నికలని, రెండు పార్టీల మధ్యన జరుగుతున్న ఎన్నికలు అని తెలిపారు.

కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు వచ్చి తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారని, ఢిల్లీ దొరల తెలంగాణ కావాలో, 4.5కోట్ల ప్రజల తెలంగాణ కావాలో ఆలోచించాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు చేసిన అన్యాయాలకు వ్యతిరేకంగానే తెలంగాణ ఉద్యమం మొదలైందన్నారు. తెలంగాణ ఎవరో ఇచ్చింది కాదని, ఎంతో మంది ఉద్యమకారులు బలిదానాలు చేసుకొని, త్యాగాలు చేస్తే తప్పనిసరి పరిస్థితుల్లో రాష్ట్ర ఆవిర్భావం జరిగిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తున్నట్లు ప్రకటించింది తప్పితే, తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్నీ గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ భవిష్యత్ కు భరోసా కల్పించే నాయకుడు సీఎం కేసీఆర్ అని, అలాంటి నాయకుడు గెలిస్తేనే భవిష్యత్ తెలంగాణ గల్లీలలో ఉంటుందన్నారు. లేదంటే ఢిల్లీ దొరలకు గులాం అనాల్సిందేనన్నారు. లక్ష్మీ నరసింహా రావు అన్ని విధాలుగా బాగుండి, సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వస్తున్నాడు తప్పితే సంపాదించాలని రావడం లేదని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో లక్ష్మీ నర్సింహారావును గెలిపిస్తేవేములవాడ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని, గెలిచిన వెంటనే తాను కూడా వేములవాడకు ఎమ్మెల్యేగా పని చేస్తాను అని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ మాట్లాడుతూ

తమ యువ నాయకుడు కేటీఆర్ కేవలం వ్యక్తి కాదని, తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ అని కొనియాడారు. యువకుల భవిష్యత్ బాగుండాలని, ప్రపంచంలోని చాలా దేశాలు తిరిగి పెట్టుబడులు తీసుకువచ్చి, ఈనాడు ఐటికి కేరాఫ్ అడ్రస్ గా హైదరాబాద్ ను మార్చిన ఘనత కేటీఆర్ కు దక్కుతుందన్నారు. కేటీఆర్ వంటి నాయకుడు తమ దగ్గర లేడని చాలా దేశాల ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ లో 11మంది ముఖ్యమంత్రి కుర్చీ కొరకు కోట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కానీ బీఆర్ఎస్ లో ఒకే ఒక్క నాయకుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. యువకులు గర్జించే సమయం అసన్నమైందని, ప్రపంచాన్ని మార్చే శక్తి యువతలో ఉందని ఇప్పటికే రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 1.60లక్షల ఉద్యోగాలు ప్రభుత్వం భర్తీ చేశామన్నారు. 88వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వచ్చాయని తెలిపారు. మళ్ళీ బీఆర్ఎస్ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, వచ్చే ఐదేండ్లలో ఎవరు ఊహించని రీతిలో వేములవాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. ఈ సమ్మేళనంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి, విద్యార్థి జేఏసీ నాయకులు మందాల భాస్కర్, దరువు ఎల్లన్న, జడ్పీ చైర్ పర్సన్ అరుణ-రాఘవ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్,ఈర్లపల్లి రాజులతో పాటు ఆయా మండలాల యువజన,విద్యార్థి విభాగం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో పాటు సుమారు20వేల మంది విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

క్రికెటర్ అజారుద్దీన్‌పై నాలుగు కేసులు నమోదు

హైదరాబాద్ నవంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్ పై నాలుగు కేసులు నమోదయ్యాయి. హెచ్‌సీఏ లో భారీ అవినీతి జరిగిందని ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో రాచకొండ పోలీసులు అజారుద్దీన్‌పై నాలుగు కేసులు నమోదు చేశారు. మరోవైపు తనపై నమోదైన నాలుగు కేసుల్లో బెయిల్ కోసం మల్కాజ్‌గిరి కోర్టును ఆయన ఆశ్రయించారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఉప్పల్ స్టేడియంలో వివిధ సామగ్రి కొనుగోళ్లలో కోట్ల రూపాయల గోల్ మాల్ జరిగిందని అజారుద్దీన్‌పై ఆరోపణలు వచ్చాయి. హెచ్‌సీఏలో కోట్ల రూపాయల నిధులు గోల్‌మాల్ చేశారని.. టెండర్ల పేరుతో థర్డ్ పార్టీకి నిధులు కట్టబెట్టారని అజారుద్దీన్‌పై కేసు నమోదు అయింది. అగ్నిమాపక పరికరాలు, క్రికెట్ బంతులు, బకెట్ కుర్చీలు, జిమ్ సామాగ్రితో సహా అనేక పరికరాల కొనుగోలు వ్యవహారంలో అవకతవకలు జరిగినట్లు తేలడంతో రాచకొండ పోలీసులు ఆయనపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. మరోవైపు నవంబర్ 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి అజారుద్దీన్ సిద్ధమైన విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి ఆయన పోటీ చేయాలని భావిస్తున్నారు.

కులగణన అంటేనే.. బీజేపీ అంటరాని అంశంగా భావిస్తున్నది : ఎమ్మెల్సీ కవిత ఫైర్

నిజామాబాద్, నవంబర్ 6: బీసీ కులగణన ఎందుకు చేపట్టడం లేదో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కుల వృత్తులకు చేయూతనివ్వకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీల జీవితాలతో ఆడుకుంటుందని ధ్వజమెత్తారు. బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ ఎందుకు చేయడం లేదని, ఓబీసీ రిజర్వేషన్లను ఎందుకు సక్రమంగా అమలు చేయడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.

దేశంలో బీసీలకు ఇంత అన్యాయం జరుగుతున్న కూడా ప్రశ్నించకుండా కాంగ్రెస్ పార్టీ పనికిరాని ప్రతిపక్ష పార్టీగా మారిందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.సోమవారం నిజామాబాద్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సీనియర్ నాయకులు పొన్నాల లక్ష్యయ్య, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎమ్మెల్యేలు గణేష్ గుప్తా, ఏ జీవన్ రెడ్డితో కలిసి కవిత విలేకరులతో మాట్లాడారు.

ఎన్నికలు ఉన్నాయి కాబట్టే బీసీలపై ఇతర పార్టీలకు ప్రేమ వచ్చిందని, ఎన్నికలు లేనప్పుడు బీసీలపై ప్రేమ చూపించింది ఎవరనేది తెలంగాణ ప్రజలు ఆలోచిస్తారని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ నాయక త్వంలోని బీఆర్ఎస్ పార్టీ బీసీలకు చేసినంత మంచి పనులు ఏ పార్టీ చేయలేదని అన్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడుగా ఉన్న ఒక బీసీ వ్యక్తిని ఎందుకు తొలగించారన్నది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చే ముందు సమాధానం చెప్పాలని అన్నారు.

బీసీ అధ్యక్షుడిని తొలగించి..బీసీని సీఎం చేస్తారా..?

బీసీ అధ్యక్షుడిని తొలగించి కొత్తగా బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని అంటున్నారు. ఉన్న పదవిని ఊడగొట్టి ఎట్టి పరిస్థితుల్లో అధికారంలోకి రాదని తెలిసి మరీ లేని పదవిని ఇస్తామని చెప్పడమంటే బీసీలను రాజకీయంగా మభ్యపెట్టడమే. గత ఎన్నికల్లో బీజేపీ 105 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయింది. ఈసారి అన్నిచోట్ల డిపాజిట్లు కోల్పోయే పరిస్థితి ఉంది. బీసీ ముఖ్యమంత్రి ఎక్కడి నుంచి చేస్తారు? బీసీ సీఎం నినాదం కేవలం ఒక రాజకీయ నినాదం, శుష్క నినాదం, శూన్య నినాదం.అది పనికొచ్చే నినాదం కాదు అని స్పష్టం చేశారు.జనగణన చేయకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందని విమర్శించారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయని పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. ఇటువంటి పార్టీ వచ్చి బీసీ డిక్లరేషన్ చేస్తే కాంగ్రెస్ చేసిన పాపాలు తొలగిపోవని, తెలంగాణ బీసీలు చైతన్యం కలిగిన వారు కాబట్టి కచ్చితంగా సీఎం కేసీఆర్ కే అండగా నిలబడతారని తేల్చి చెప్పారు.

బీసీల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి..

కులగణన అంటేనే ఒక అంటరాని అంశంగా బీజేపీ భావిస్తున్నదని ఘాటుగా విమర్శించారు. 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే చేపట్టి రాష్ట్ర ప్రజల స్థితిగతులు తెలుసుకొని అన్ని వర్గాలకు అవసరమైన పనులను చేస్తున్నారని చెప్పారు.బీసీ కులగణన ఎందుకు చేపట్టలేకపోతున్నదో బీజేపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓబీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఎందుకు ప్రవేశపెట్టలేదని ప్రశ్నించారు. జాతీయ బీసీ కమిషన్ ను నిర్వీర్యం చేయడం సరికాదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని స్పష్టం చేశారు. బీసీల అభ్యున్నత కోసం అనేక కార్యక్రమాలు చేపడుతూ దేశానికి మార్గనిర్దేశం చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిజామాబాద్ అర్బన్ నుంచి కాంగ్రెస్ తరఫున షబ్బీర్ అలీ పోటీ చేయడంపై స్పందిస్తూ? కామారెడ్డి లో చెల్లని రూపాయి నిజామాబాద్ ఎలా చెల్లుతుందన్నది ప్రజలు ఆలోచించాలని కోరారు. కామారెడ్డి నుంచి పారిపోయి వచ్చిన వ్యక్తిని నిజామాబాద్ ఆదరిద్దామా అన్నదానిపై ప్రజలు ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ అర్బన్ లో మరొకసారి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గణేష్ గుప్తాను భారీ మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ గెలుపొందడం అంటే.. తోడేళ్ల మంద గొర్రె పిల్లలపై పడ్డట్టే : మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యపేట, నవంబర్ 6: యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా సూర్యాపేటలో రాబోయే పాలన ఉండబోతుందని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కుడకుడ గ్రామంలో అంత్యోదయ మహిళా పరస్పర సహకార పొదుపు సంఘం సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. అనంతరం సూర్యాపేట కార్పెంటర్స్ నూతన కార్యవర్గ పదవీ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత రెండు పర్యాయాలు సూర్యాపేట ప్రజలకు ఇచ్చిన హామీలు మొత్తం నెరవేర్చామని అన్నారు. సూర్యాపేటలో పారిశ్రామిక హబ్ నెల కొల్పడమే తన భవిష్యత్ లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దన్న మంత్రి కాంగ్రెస్ గెలుపొందడం అంటే..తోడేళ్ల మంద గొర్రె పిల్లలపై పడటమే అన్నారు.

గత మ్యానిఫెస్టోలను నూటికి నూరు శాతం అమలు చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సర్కారు హయాంలోనే మహిళా సంఘాల అభివృద్ధి జరిగిందన్న మంత్రి పనిచేసే ప్రభుత్వానికి సబ్బండ వర్గాలు అండగా నిలబడాలని కోరారు. మరోసారి శాసన సభ్యుడిగా ఆశీర్వదించండి? సేవకుడిగా పనిచేస్తానని హామినిచ్చారు.అనంతరం సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

నకిరేకల్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్..బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నల్లగొండ, నవంబర్ 6: జిల్లాలోని నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ నాయకుడు ముద్దం బాలరాజుతో 500 మంది నాయకులు, కార్యకర్తలు రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మునుగోడు, ఖమ్మం, నల్గొండ నుంచి ఎన్ని వేల కోట్లు వచ్చినా నియోజకవర్గ ప్రజల మనసు చిరుమర్తి వైపే ఉంటుందన్నారు.

రూ.135 కోట్లతో నకరేకల్ పట్టణాన్ని అభివృద్ధి చేశానని.. వీరేశం తన ఐదేళ్ల కాలంలో ఐదు కోట్లు కూడా పట్టణానికి తీసుకురాలేకపోయాడని విమర్శించారు. అలాంటి వీరేశానికి ఎందుకు ఓట్లు వేస్తారని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ని గెలిపిస్తాయని, నకిరేకల్ ప్రజలు ఆశీర్వదించి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, సుంకరి మల్లేష్ గౌడ్, తదతరులు ఉన్నారు.

శాంతియుత అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, నవంబర్6 (నేటినిజం ప్రతినిధి): సోమవారం రోజున వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టెముల, ఫజుల్ నగర్, సుకలమర్రి, ఏదురుగాట్ల,మర్రిపెల్లి,లింగంపెల్లి, గ్రామాల్లోని నార్మల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి శాంతియుత వాతావరణంలో ఎన్నికల జరిగేలా అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ...

రానున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వేములవాడ రురల్ పరిధిలోని పలు నార్మల్, క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్ లను సందర్శించి,అత్యవసరం ఉన్న పోలింగ్ స్టేషన్ ప్రాంతాలలో సిసి కెమెరాల ఏర్పాటు, పోలింగ్ స్టేషన్ లో మౌలిక సదుపాయాల ఏర్పాటు ముందుగానే చూసుకోవాలని, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేయాలని, అధికారులు సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉంటూ, సమస్యాత్మక గ్రామాలను విధిగా వర్యటిస్తూ అట్టి గ్రామాలపై దృష్టిసారించాలని అధికారులకు తెలిపారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర సాయుధ బలగాల చేత ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు వినియోగించుకునేల ధైర్యం కల్పించడం జరుగుతుంది అన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని పాటించాలని ప్రయాణ సమయాల్లో యాబై వేళా కంటే ఎక్కువ నగదు తీసుకవేళ్ళేవారు వాటికి సంబంధించిన సరైన పత్రాలు దగ్గర పెట్టుకోవాలని అన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని అన్నారు..ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచరి, సి.ఐ కృష్ణకుమార్,ఎస్.ఐ మారుతి సిబ్బంది ఉన్నారు.

గెలిచిన ఆరు నెలల్లోపు ముంపు గ్రామాల సమస్యలన్నీ పరిష్కరిస్తా

-యువత ఉపాధి కొరకు ప్రణాళికలు సిద్ధం

-నిర్వాసితుల స్వయం ఉపాధికై పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తా

-బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు

రాజన్న సిరిసిల్ల, నవంబర్6 (నేటినిజం ప్రతినిధి): ముంపు గ్రామాల సమస్యలపై తనకు సంపూర్ణ అవగాహన ఉందని, గెలిచిన 6నెలల్లోపు సమస్యలన్నీ పరిష్కరిస్తానని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు హామీ ఇచ్చారు. గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా సోమవారం వేములవాడ అర్బన్ మండలంలోని చింతల్ ఠాణా, శభాష్ పల్లి, కొడిముంజ ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి ఏండ్లు గడుస్తున్నా నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కాకపోవడం చాలా బాధాకరమని, 2004 లో మొదలైన ప్రాజెక్టు కు 2014 వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదని ప్రశ్నించారు. యువతకు ఉపాధి కల్పించేందుకు మంత్రి కేటీఆర్ కృషి చేస్తున్నారని, ఇప్పటికే అమెరికా కంపెనీతో ఒప్పందం చేసుకొని రూ.600కోట్లతో చేపల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని, ఇది అందుబాటులోకి వస్తే సుమారు 5వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఇప్పటికే బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ముంపు గ్రామాల సమస్యలను చాలా వరకు పరిష్కరించిందని, కారు గుర్తుపై ఓటేసి ఒక్క అవకాశం ఇస్తే రాబోయే రోజుల్లోనూ మిగిలిన అన్ని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలన్నీ సక్రమంగా అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు వెళ్లిన చల్మెడకు గ్రామస్తులు, మహిళ సోదరీమణులు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. శభాష్ పల్లిలో భారీ గజమాలతో సన్మానించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీపీ బూర వజ్రమ్మ-బాబు, వైస్ ఎంపీపీ రవి చందర్ రావు, సర్పంచ్ రేగులపాటి రాణి, పార్టీ మండల అధ్యక్షుడు ఊరడి ప్రవీణ్, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఊరడి రాం రెడ్డి, సెస్ డైరెక్టర్ రేగులపాటి హరి చరణ్ రావు, ప్యాక్స్ చైర్మన్ కృష్ణ దేవరావు, సర్పంచులు రేగులపాటి రాణి, రాసురి రాజేశం, ఎంపీటీసీ గాలి పెల్లి సువర్ణస్వామి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,, నాగార్జున , బత్తుల మహేందర్, జలంధర్, అనిల్, మల్లికార్జున్, మధు ప్రేమ్, విజయ్, తిరుపతి, విజయ్ యాదవులు, బాబు మియా,చంద్రగిరి దేవరాజ్,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ డిపాజిట్ అందజేత..

ప్రచారంలో భాగంగా చింతల్ ఠాణా ఆర్ అండ్ ఆర్ కాలనీకి వెళ్లిన చల్మెడకు గ్రామానికి చెందిన రేగులపాటి వెంకట్ రావు, రేగులపాటి శంకర్ రావు, గుర్రం మల్లారెడ్డి, పర్వతి మహేష్, బొప్ప శ్రీనివాస్ లు రూ.25వేలు ఎన్నికల డిపాజిట్ గా అందజేశారు.

కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభివృద్ధిని మరిచి.. తన అభివృద్ధిని చూసుకున్నాడు : ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నల్లగొండ, నవంబర్ 6: సీఎం కేసీఆర్ పాలనలో ప్రతిపల్లె నేడు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నది. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని నల్లగొండ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు.

సోమవారం కనగల్ మండలం పొనుగోడులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక మహిళలు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ బుడ్డరఖాన్ రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే 3 గంటల కరెంటు ఇస్తామని సిగ్గు లేకుండా చెప్పుకుంటున్నారు.

గతంలో ఆడపిల్లను పురిట్లోనే చంపేసే రోజుల నుంచి ఆడ పిల్ల పుడితే కళ్యాణ లక్ష్మి వస్తుందన్న సంతోషంతో తెలంగాణ ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు. ఆడ పడచుల పెండ్లికి కాంగ్రెస్ నాయకులు కనీసం దస్తీ కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.

సీఎం కేసీఆర్ మూడోసారి అధికారంలోకి వస్తే ప్రతి మహికు మహిళా భృతి కింద నెలకు 3016 ఇస్తామన్నారు. పదవుల కోసమే కాంగ్రెస్ నాయకులు పని చేస్తారు. నిధులు ఉన్నా కూడా కోమటిరెడ్డి వెంటకరెడ్డి నల్గొండను అభివృద్ధి చేయలేకపోయాడు.

కానీ, సొంతంగా మాత్రం అభివృద్ధి చెందాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చాడ కిషన్ రెడ్డి, చకిలం అనిల్ కుమార్, ఇన్‌చార్జి కటికం సత్తయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ దోతి శ్రీనివాస్, వంగాల సహదేవ రెడ్డి, మండల మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్య, ఎంపీపీ కరింపాషా, జెట్పీటీసీ చిట్లం వెంకటేశం, ఎంపీటీసీ పులకరం ఆండాలు, గ్రామ శాఖ అధ్యక్షుడు కట్ట ఊషయ్య, శ్రీధర్‌రావు, తదితరులు ఉన్నారు.

పవర్ ట్రాన్స్‌మిషన్‌లో 'ప్రీమియం' సరికొత్త ఉత్పత్తులు

హైదరాబాద్, నవంబర్ 6: పవర్ ట్రాన్స్‌మిషన్ పరిశ్రమలో అగ్రగామిగా పేరుగాంచిన ప్రీమియం సరికొత్త ఉత్పత్తులను ప్రవేశ పెట్టినట్లు ప్రీమియం ట్రాన్స్‌మిషన్ ఎండీ, ప్రెసిడెంట్ నీరజ్ బిసారియా తెలిపారు. ఎక్స్‌సెలేటర్ బ్రాండ్ క్రింద పీటీఎక్స్ఎల్ ఫ్లూయిడ్ కప్లింగ్, ఎక్స్ఈ గేర్డ్ మోటార్ అనే రెండు ఉత్పత్తులను విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. 1961లో స్థాపించిన ఈ పరిశ్రమ మారుతున్న అవసరాలకు అనుగుణంగా ప్రీమియం నిరంతరం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ఉత్పత్తులు పరిశ్రమ ప్రమాణాలను పునర్నిర్వచించగలవని తెలిపారు. ఇన్నోవేషన్ మా ప్రయాణం తాలుకా గుండెలో ఉందన్నారు. సృజన్ 3.0తో పరిశ్రమ అవసరాలను తీర్చడమే కాకుండా వాటిని అంచనా వేయడం, అధిగమించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రీమియం ట్రాన్స్‌మిషన్ ఆరు దశాబ్దాలుగా ప్రపంచ పవర్ ట్రాన్స్‌మిషన్ మార్కెట్‌లో సముచిత స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. వార్మ్ గేర్‌బాక్స్‌లు, హెలికల్ గేర్‌బాక్స్‌లు, ప్లానెటరీ గేర్‌బాక్స్‌లు, గేర్డ్ మోటార్‌లు, ఫ్లూయిడ్ కప్లింగ్‌లను కలిగి ఉన్నామన్నారు. ఇది విస్తృతమైన ఉత్పత్తి శ్రేణిలో శ్రేష్ఠత పట్ల మా నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. మా అనుబంధ సంస్థ ప్రీమియం మోషన్ కింద మా పరిధిని విస్తృతం చేస్తున్నామన్నారు. పరిశోధన, అభివృద్ధిపై వ్యూహాత్మక దృష్టితో ప్రీమియం మోషన్ స్లెవ్ డ్రైవ్‌లు, సోలార్ ప్యానెల్ క్లీనింగ్ రోబోట్‌ల వంటి అధునాతన పరిష్కారాలలో ప్రత్యేకతను కలిగి ఉన్నామన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.